మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 156 | శుక్రవారం 12 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




## జగన్‌కు బుర్ర ఉందా..?

బెంగళూరు నుంచి వస్తాడు.. కథ చెప్పి పోతాడు: అనిత, అనగాని








## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది



- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు.

## కాంగ్రెస్‌లో తృణమూల్ విలీనం అవుతోందా?

### క్లారిటీ ఇచ్చిన హస్తం పార్టీ



- టీఎంసీ విలీన ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్
- అవన్నీ వదంతులేనన్న కేసీ వేణుగోపాల్
- జాతీయ అంశాలపైనే చర్చించామని వెల్లడి
- మమత, రాహుల్‌తో మమత భేటీతో ఊహాగానాలు
- విలీనంపై ఇప్పటి వరకు స్పందించని టీఎంసీ

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కాంగ్రెస్‌లో విలీనం కానుందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అలాంటి చర్చలు ఎక్కడా జరగలేదని స్పష్టం చేసింది. ఈ వార్తలన్నీ పూర్తిగా నిరాధారమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కొట్టిపారేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశానికి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు..

### 'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి



- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు పేరు చిక్కులు
- 'టీఆర్ఎస్' పేరు తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్
- మహారాష్ట్రకు చెందిన ఓ పార్టీ కూడా అదే పేరు కోసం దరఖాస్తు
- కవిత పార్టీ పేరుపై ఈసీకి వందలాది ప్రజా అభ్యంతరాలు
- వివరణ ఇచ్చేందుకు ఎన్నికల సంఘాన్ని కలవనున్న కవిత ప్రతినిధులు

కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి.

## హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్..

### రూ.5000 కోట్ల స్కామ్‌కు చెక్!



- రూ. 5000 కోట్ల భారీ మోసానికి పోలీసులు అడ్డుకట్ట
- 'ఇగ్నైట్' పేరుతో కొత్త స్కామ్‌కు తెరలేపిన క్యూనెట్ నిర్వాహకులు
- ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్‌తో ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- సంస్థ ఏర్పడిన 18 రోజుల్లోనే చర్యలు తీసుకున్న హైదరాబాద్ సీపీఎస్

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు



### భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు.

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

### ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు – పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



## కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం

### 4వేల ఇవిఎంల దగ్ధంతో అనుమానాలు

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇది విధ్వంసక చర్య కావొచ్చని బెంగాల్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చంద్రిమ భట్టాచార్య అనుమానం వ్యక్తం చేశారు కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనంలో ఉంచిన వేలాది ఈవీఎంలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈవీఎంలను ఉంచిన ప్రాంతంలోనే మంటలు తీవ్రంగా వ్యాపించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఈవీఎంలు కాలిపోయాయి ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పది నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా అనే అంశాన్ని దర్యాప్తు చేస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి స్పష్టత వస్తుంది' అని బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ తెలిపారు.

## సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ



- రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి
- బెంగళూరు మెట్రో, రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రధానంగా చర్చ
- గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న శివకుమార్

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి
- దీని ద్వారా శిథిలావస్థలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి
- భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



## ఆర్ అండ్ బీలో రోడ్స్ ఈఎన్సీ ఎవరు..?



### మోహన్ నాయక్ ఏసీబీకి దొరికిపోవడంతో పోస్టులు ఖాళీ ఐఆర్‌సీకి కొత్త సారథి నియామకం.!

రాష్ట్ర రోడ్లు–భవనాల శాఖలో స్టేట్ రోడ్స్ ఇంజినీర్ ఇన్ చీఫ్ పోస్టులో ఉన్న మోహన్ నాయక్ ఏసీబీకి దొరికిపోవడంతో పోస్టు ఖాళీ అయింది. రోడ్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ (ఆర్‌డీసీ)కు ఎండీగా కూడా నాయక్ వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ 2 పోస్టుల్లోకి ఎవరు రానున్నారనేది చర్చనీయాంశంగా మారింది. సదరు అధికారిపై సస్పెన్షన్ ఆర్డర్ ఇంకా రాలేదని, అదే సమయంలో కొత్త బాధ్యతలు కూడా

## హామీలు నెరవేర్చలేక కేంద్రంపై నిందలా

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ డికె అరుణ

రాష్ట్ర ప్రభుత్వం పనులు చేయలేక కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు.



# కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు..

పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' అనే సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది. ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, తమ వాదనలు వినిపించేందుకు కవిత ప్రతినిధుల బృందం త్వరలో ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతోంది. ఒకే పేరుపై ఇన్ని వైపుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న తరుణంలో కవిత తన కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరును దక్కించుకుంటారా లేదా అన్నది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

# సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ

కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డీకే శివకుమార్ తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. గురువారం ఢిల్లీలో ఈ భేటీ జరిగింది. కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానిని కోరారు. జూన్ 3న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్, తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం నీతి ఆయోగ్ సమావేశాలను బహిష్కరించగా, అందుకు భిన్నంగా శివకుమార్ ఈ సమావేశానికి హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రంతో సమన్వయంతో పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలను ఆయన ఈ సందర్భంగా ఇచ్చారు. ప్రధానితో భేటీకి ముందు శివకుమార్ కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్లు, పెరిఫెరల్ రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కోరారు. బెంగళూరు మెట్రో ఫేజ్-2 సవరించిన అంచనాలకు, అలాగే ఫేజ్-3 ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు బెంగళూరు నుంచి మైసూరు, తుమకూరు, కోలార్ నగరాలను అనుసంధానిస్తూ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రధాని మోదీతో జరిపిన చర్చలు అత్యంత ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా సాగాయని శివకుమార్ వెల్లడించారు. రాష్ట్ర సంక్షేమం, ప్రగతి కోసం కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని గతంలో ప్రధాని ఇచ్చిన హామీని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు:

రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హామీలు నెరవేర్చలేక కేంద్రంపై నిందలా

గురువారం మక్తల్‌లో ఎంపీ డీకే అరుణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రహదార్లు, అంగన్వాడీ కేంద్రాలు, భవనాలు, బాలింతలకు, గర్భిణీలకు కేంద్ర ప్రభుత్వమే పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో ఏ ఒక్క పెండింగ్ పనులు చేయలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రాంతాల మధ్య విద్వేషాలు, సెంటిమెంట్‌తో మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరొక్కసారి గారడి మాటలతో అబద్ధం చెప్పి అధికారంలో వచ్చాడని మండిపడ్డారు. రెండు తులాల బంగారం, మహిళలకు రూ.2 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదంటూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చేసిన అభివృద్ధి ఏమిటని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అప్పు ఎంతో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడంగల్‌లో రోడ్లు వేస్తే సరిపోదని.. రాష్ట్రమంతా వేయాలన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఇంటి జాగా లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు ఇస్తామన్న హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. దేశంలో అధిక కాలం ప్రధాన మంత్రి పదవి చేపట్టి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారన్నారు. దేశాన్ని అన్ని రకాలుగా బీజేపీ అభివృద్ధి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే దేశ ప్రజలు మూడోసారి బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టారని డీకే అరుణ చెప్పారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



# హర్యానాలో బిష్ణోయ్ గ్యాంగ్ దాడి జిమ్ యాజమానిపై కాల్పులు.. అక్కడికక్కడే మృతి చెందిన ట్రైనర్ కపిల్

హర్యానాలోని హన్సి ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఒక ఘోరమైన హత్యాకాండ చోటుచేసుకుంది. ఫవ్వారా చౌక్ సమీపంలో తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో, కపిల్ అనే రెడ్ జిమ్ యజమాని యువతీ యువకులకు వ్యాయామ శిక్షణ ఇస్తుండగా ఈ దాడి జరిగింది. హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు, కపిల్‌ను లక్ష్యంగా చేసుకుని అతి సమీపం నుండి దాదాపు 10 రౌండ్ల కాల్పులు జరిపారు. దుండగులు అతని తల, వీపు భాగాలను గురిచేసి కాల్చడంతో కపిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఆకస్మిక కాల్పుల సమయంలో అక్కడ వ్యాయామం చేస్తున్న శిఖ అనే మహిళకు కూడా బుల్లెట్ గుర్తులు తగలడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం హిసార్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తును ముమ్మరం చేశాయి. హత్య జరిగిన కొద్దిసేపటికే, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన హరి బాక్సర్ అనే సభ్యుడు ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేస్తూ ఈ హత్యకు తామే బాధ్యులమని ప్రకటించాడు. తనతో పాటు ఆర్‌డి ధలివాల్, హర్మాన్ సంధు, విక్రమ్ కాథల్ కలిసి ఈ దాడికి వ్యూహం రచించినట్లు పేర్కొన్నాడు. గతంలో షేక్‌పురా ధరిక్‌పురియాలో జరిగిన కాల్పుల ఘటనలో కపిల్ తమ ప్రత్యర్థులకు కుట్రపూరితంగా సహకరించాడని, అందుకే అతడిని అంతమొందించామని ఆడియోలో తెలిపాడు. ఈ విషయమై గతంలో తమ అనుచరుడు సుందర్ హన్సి ద్వారా కపిల్‌ను రెండుసార్లు హెచ్చరించినప్పటికీ అతను వినలేదని పేర్కొన్నాడు. అంతేకాకుండా.. ఇటీవల ఢిల్లీలో జరిగిన కాల్పుల ఘటనకు కూడా తమ గ్యాంగే కారణమని, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు సన్నిహితంగా ఉంటున్న సదరు వ్యక్తికి ఎంత భద్రత ఉన్నా వదిలిపెట్టబోమని ఆ ఆడియోలో తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. ప్రస్తుతం విదేశాల్లో తలదాచుకుంటూ ఈ తరహా దాడులకు పాల్పడుతున్న బిష్ణోయ్ గ్యాంగ్ కదలికలు పోలీసు వ్యవస్థకు పెద్ద సవాల్‌గా మారాయి.

# ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాలపై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క కొత్త నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేపట్టిందని కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రజలు నివశిస్తున్న ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, శానిటేషన్ తదితర అభివృద్ధి చేపట్టాలని, జనాలు లేని చోట పనులు చేయడం సరైనది కాదని సూచించారు.

# ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# అప్పులతో కాలక్షేపం చేసిన కెసిఆర్ మంత్రి వివేక్ ఘాటు విమర్శలు

కేసీఆర్ హయాంలో ఇష్టమొచ్చినట్లుగా అప్పులు చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు వేయడమే తప్ప.. నిధులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండలం నగరం రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడారు. కాంగ్రెస్‌ది పేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సిద్దిపేటకు పదివేల ఇళ్లు ఇచ్చామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు 50 శాతం వరకు స్లాబ్ లెవల్‌కు వచ్చాయని మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు. ఎవరైనా ఇళ్లు లేని వారు కట్టుకుంటామని చెబితే.. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని స్పష్టం చేశారు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తున్నామని వెల్లడించారు. రూ.300 కోట్లు తెలంగాణ ఆర్టీసీకి కేటాయించామని వివరించారు. సిద్దిపేట జిల్లాకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. స్కూల్ పిల్లలకు ఫ్రీ బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకి మధ్యాహ్న భోజనం ఫ్రీగా అందజేస్తున్నామని అన్నారు. రెండు రోజుల్లో ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారని చెప్పారు. రాష్ట్రంలో సరిపోయినంత యూరియా ఉందని.. కొరతలేదని చెప్పుకొచ్చారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా రైతన్నలకు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి

# ఇడి కోర్టుకు రాజ్ కసిరెడ్డి లిక్కర్ స్కాంతో రూ.195 కోట్ల నష్టం

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏపీ బేవరెజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసు దేవా రెడ్డి, రాజ్‌కసి రెడ్డిలని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన అనంతరం ఈడి కోర్టులో హాజరు పరిచారు. అయితే, ఈకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, వాసుదేవరెడ్డి తన అధికారిక హోదాను ఉపయోగించి అధిక ధరలకు ముందస్తుగా నిర్ణయించిన సంస్థలకు మద్యం రవాణా టెండర్లు కట్టబెట్టారని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ స్కాంలో రాజ్ కసిరెడ్డి, వాసుదేవా రెడ్డికి బంధువులకు చెందిన రూ.441.63 కోట్ల ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసిన విషయం తెలిసిందే. అలాగే, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకి సంబంధించిన హైదరాబాద్ నివాసంలో ఈడీ అధికారులు గురువారం సోదాలు జరిపారు. తనిఖీల అనంతరం కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.195 కోట్ల మద్యం రవాణా కుంభకోణానికి పాల్పడి, మనీలాండరింగ్‌కి ఆయన పాల్పడినట్లు గుర్తించారు.

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్.. రూ.5000 కోట్ల స్కామ్‌కు చెక్!

హైదరాబాద్ పోలీసులు సుమారు రూ. 5,000 కోట్ల భారీ ఆర్థిక మోసాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకున్నారు. 'ఇగ్నైట్' పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న మనీ సర్క్యులేషన్ నెట్‌వర్క్‌ను ఛేదించి, నలుగురు కీలక నిందితులను అరెస్టు చేశారు. అమాయక ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేసేందుకు సిద్ధమైన ఈ ముఠా కుట్రను సీసీఎస్ పోలీసులు ముందే పసిగట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు. ఈ వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సదరు సంస్థ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన కేవలం 18 రోజుల్లోనే పోలీసులు రంగంలోకి దిగి, పెను నష్టం జరగకుండా నివారించడం విశేషం. గతంలో నిషేధానికి గురైన క్యూనెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ నెట్‌వర్క్‌ల నిర్వాహకులే 'ఇగ్నైట్' పేరిట ఈ సరికొత్త మోసానికి తెరలేపినట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) దర్యాప్తులో వెల్లడైంది. గత మూడు దశాబ్దాలుగా ఈ ముఠా వరుసగా గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్‌నెట్, క్యూనెట్, తాజాగా ఇగ్నైట్ రూపంలో వివిధ పేర్లతో ప్రజలను వంచిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు బాధితులు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. భారీస్థాయిలో ప్రజలు ఆర్థికంగా నష్టపోకముందే ఇలాంటి మనీ సర్క్యులేషన్ రాకెట్లను గుర్తించి, వాటిని నిర్మూలించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీపీ సజ్జనార్ వివరించారు.

# కాంగ్రెస్‌లో తృణమూల్ విలీనం అవుతోందా?

ఈ భేటీ తర్వాతే రెండు పార్టీల విలీనంపై ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఆ సమావేశంలో జాతీయ రాజకీయ అంశాలపై మాత్రమే చర్చ జరిగిందని వేణుగోపాల్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలను మరింత సమర్థంగా ఎలా లేవనెత్తాలనే అంశంపైనే చర్చ జరిగిందన్నారు. విలీన ప్రతిపాదన గానీ, అలాంటి చర్చలు గానీ అస్సలు జరగలేదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల టీఎంసీ తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో అసమ్మతి పెరిగిందన్న వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో టీఎంసీ విలీనం కావచ్చన్న ప్రచారం ఊపందుకుంది. ఇదే అంశంపై టీఎంసీ ఎంపీ సౌగత రాయ్ కూడా స్పందించారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడం అవసరమని చెప్పారు. అయితే అది కూటమి రూపంలో ఉంటుందా, విలీనం రూపంలో ఉంటుందా అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. మరోవైపు విలీనంపై టీఎంసీ అధిష్ఠానం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

# ఆర్ అండ్ బీలో రోడ్స్ ఈఎన్సీ ఎవరు.?

ఎవరికీ ఇవ్వలేదని శాఖ వర్గాల ద్వారా తెలిసింది. ఆర్ అండ్ బీ రీ-ఆర్గనైజేషన్‌లో మంజూరైన దాని ప్రకారం స్టేట్ రోడ్స్ విభాగానికి చీఫ్ ఇంజినీర్ పోస్టు మాత్రమే ఉంది. మోహన్ నాయక్ శాఖలో సీనియర్‌గా ఉండడంతో ఆయనకు ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ)గా పదోన్నతి కల్పించి, స్టేట్ రోడ్స్ ఈఎన్సీగా బాధ్యతలు ఇచ్చారు. వాస్తవానికి ఈ పోస్టులో సీఈ ఉంటారు. ప్రస్తుతం మోహన్ రిమాండ్‌లో ఉండడంతో సీఈ హోదాలో ఉన్నవారితోనే పోస్టును భర్తీ చేయాల్సి ఉందని శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్త వారికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

# సమతుల్య ఎరువుల వాడకంతో ఆరోగ్యకరమైన నేల






**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 11** : సమతుల్య ఎరువులు వాడకంతో నేల ఆరోగ్యవంతంగా ఉంటుందని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సోమయాజుల పల్లె గ్రామంలో నంద్యాల ఆర్ఏ ఆర్ఎస్ శాసరవేత్తలు ఖేత్ బచావో అభియాన్ ధర్తీ మాత బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ మోహన్,విష్ణువర్ధన్,డాక్టర్ సతీష్, నంద్యాల జిల్లా వనరుల కేంద్ర ఏడి చెన్నయ్య ఆత్మబీటీఎం ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ఎరువులు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. వివిధ పంటల్లో విత్తన శుద్ధి ప్రాధాన్యత గురించి వివరించారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వలన చీడపీడల తెగులు ఎక్కువ అవుతాయని తెలిపారు. వేప సంబంధిత నూనెలను పంట తొలి దశలో పిచికారి చేయడం వలన పురుగు గుడ్లు, లార్వాదశలను నశింపజేయవచ్చునని సూచించారు. పచ్చి రొట్టె ఎరువులు అయినా జనుము జీరుగా పెల్లి పెసర వంటి పంటలను ఒక ఎకరాకు 10 కిలోల చొప్పున తల్లి 45 రోజుల తర్వాత పొలంలోనే దున్ని వేయడం వలన, 15 నుండి 20 శాతం పోషకాలు భూమికి లభ్యం అవడమే కాకుండా కార్బన్ కూడా పెరిగి సూక్ష్మజీవులు వానపాములు పెరిగి భూమి గుల్ల బారుతుంది అని తెలిపారు. తర్వాత భూమి పరీక్ష చేయించుకోవాలని భూసార పరీక్షల ఆధారంగా వివిధ పంటల్లో సిఫారసు మేరకు సమతుల్య ఎరువులు వేసుకోవాలని తద్వారా భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం ఎల్నినో వర్షాభావ పరిస్థితి వచ్చే అవకాశం ఉంది కాబట్టి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తక్కువ నీటిని వాడుకునే అపరాల పంటలు కొర్ర, సజ్జ,ఆముదం రాగులు, నువ్వులు వంటి పట్టాలను ఎంచుకోవాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు.

**యాప్ ద్వారా చీడపీడల నిర్ధారణ** వ్యవసాయ శాఖ కొత్తగా చీడపీడలను గుర్తించే ఏపీఏఐఎంఎస్ యాప్ రైతుల మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. రైతే స్వయంగా చీడపీడల నిర్ధారణ చేసుకొని వ్యవసాయ శాఖ సూచనలు నివారణ చర్యలు యాప్ ద్వారా సకాలంలో సరైన పురుగు తెగులు మందు సరైన మోతాదులో ఉపయోగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఓంకార దేవస్థానం చైర్మన్ చెన్నారెడ్డి వ్యవసాయ విస్తరణ సిబ్బంది హుస్సేనమ్మ, నాన్ కి బాయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆశీర్వాదం, ఈశ్వరయ్య మహేంద్ర, లక్ష్మి సౌజన్య తదితర రైతులు పాల్గొన్నారు.

## జబ్బవాపు వ్యాధి రాకుండా టీకాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 11:** తెల్ల పశువులకు జబ్బ వాపు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమానికి పశువైద్యాధికారులు శ్రీకారం చుట్టారు. ఈ నెల 11 నుండి 30వ తేదీ వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని ప్రకటించారు. వర్షాకాల ప్రారంభంలో జబ్బ వాపు వ్యాధి తెల్ల పశువులకు సోకే అవకాశం ఉంది. జబ్బ వాపు వ్యాధి ఎంతో ప్రమాదకరమైనది. ఈ వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులు మట్టిలోనూ, పచ్చిక బయళ్లలోనూ ఉంటాయి. వర్షాకాలంలో మట్టి ద్వారా కలుషితమైన మేత మేయ డం ద్వారా, నీటిని తాగడం ద్వారా ఈ సూక్ష్మజీవులు శరీరంలోకి ప్రవేశించి జబ్బ వాపు వ్యాధిని వ్యాపింప చేస్తాయి. తీవ్రమైన జ్వరం 104 డిగ్రీల ఫారం హీట్, ఆకలి మందగించడం, మేత మేయకపోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం,భుజము లేదా తొడ భాగాలలో నొప్పితో కూడిన వాపులు ఉండటం,కుంటుతు నడవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వర్షాకాలం ప్రారంభంలో జబ్బ వాపు వ్యాధి తెల్ల పశువులకు సోకే అవకాశం అధికంగా ఉంటుంది. గురువారం పెద్దదేవలాపురం, భోజనం, చిన్నదేవలాపురం గ్రామాలలోని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అనూష, జె వివో సునీల్ కుమార్, వి ఏ పాపిరెడ్డి, ఆహాలు జయశ్రీ,,అర్జున్ పాల్గొన్నారు.



# డోన్‌లో 'విలేజ్ హెర్డ్ ఫర్టిలిటీ రిజిస్టర్' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల



**నందిపత్రిక –డోన్** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంవర్ధక రంగమే వెన్నెముక అని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "గ్రామాలలో పశు వుల సమూహాము పునరుత్పత్తి పుస్తక ఆవిస్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఆయన కార్యక్రమానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయడం ద్వారా పాడి రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ సరికొత్త కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. "విలేజ్ హెర్డ్ ఫర్టిలిటీ రిజిస్టర్ ద్వారా పశువుల పునరుత్పత్తి స్థితిగతులను అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చు. దీనివల్ల పశువులకు సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించడానికి గొప్ప అవకాశం కలుగుతుందన్నారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, పాడి పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలనేదే ప్రభుత్వ సంకల్పమన్నారు. రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి వినూత్న పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పశువుల సంరక్షణకు, రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న పశు సంవర్ధక శాఖ అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీమసుధాకర్ రెడ్డి,అలెబాద్ పరమేష్,మల్లికార్జున, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా వెటర్నరీ ఆసుపత్రిని ఆకస్మిక్ణ తనిఖీ చేసిన నంద్యాల డిప్యూటీ డైరెక్టర్



**నందిపత్రిక –ప్యాపిలి,** ప్యాపిలి మండల కేంద్రంలోని ఏరియా వెటర్నరీ ఆసుపత్రిని గురువారం నంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను, మందుల నిల్వలను పరిశీలించిన ఆయన, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ.. మండలంలోని ఆవులు, ఎద్దులకు సకాలంలో జబ్బ వాపు వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయాలని వైద్యాధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత రైతుల ఆర్థికాభివృద్ధి పశుసంపదపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పాడి పశువులలో కృత్రిమ గర్భధారణ శాతాన్ని మరింత పెంచాలని, సెక్స్ సార్టెడ్ సెమెన్ విధానం ద్వారా మేలైన పశుజాతిని వృద్ధి చేసి, తద్వారా మండలంలో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా చర్యలు చేపట్టాలి. గొర్రెలు, మేకలపెంపకందారులకు తగిన సలహాలు ఇస్తూ మాంస ఉత్పత్తిని పెంచేలా ప్రోత్సహించాలని నాణ్యమైన కోళ్ల మాంసం, కోడిగుడ్ల ఉత్పత్తిని పెంచడంపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏ డి విక్టర్ ప్యాపిలి వెటర్నరీ ఆసుపత్రి సిబ్బంది, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలదుర్గంలో జామియా మస్జిద్ పునఃనిర్మాణ భూమిపూజ





### ముఖ్య అతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మత సామరస్యమే సమాజ అభివృద్ధికి మూలస్తంభం: ఎమ్మెల్యే

**నందిపత్రిక –ప్యాపిలి** మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో గురువారం నాడు జామియా మస్జిద్ పునఃనిర్మాణ భూమిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల పాల్గొని పనులను ప్రారంభించారు. మస్జిద్ పునఃనిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ ముస్లిం మత పెద్దలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

**ఐక్యతకు ప్రతీకగా మస్జిద్ నిర్మాణం:**

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

"మత సామరస్యం, సోదరభావం అనేవి సమాజ ప్రగతికి మూలస్తంభాలు. జలదుర్గం గ్రామంలో జామియా మస్జిద్ పునఃనిర్మాణం ఇక్కడి ప్రజల ఐక్యతకు, స్నేహభావానికి నిదర్శనంగా నిలుస్తుందని

అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. మస్జిద్ నిర్మాణానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. తమ పిలుపును మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముస్లిం సోదరులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, జలదుర్గం పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రథమ చికిత్స కేంద్రాలు- ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ



**బద్వేల్, జూన్ 11: (నంది పత్రిక)** బద్వేల్ మండలం మున్సిపాలిటీ పరిధిలోని నంది పల్లె, చింతలచెరువు లోని శ్రీ లక్ష్మీ, వెంకట సుధ, శశి ,అమీర్, రమణయ్య ప్రథమ చికిత్స కేంద్రాలు, పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రి గోపాలకృష్ణ ఆసుపత్రులను తొట్టిగారిపల్లె వైద్య అధికారులు రాజేష్ కుమార్, శశివర్ధన్ రెడ్డిలు గురువారం తనిఖీలు చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ డిప్యూటీ జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ప్రథమ చికిత్స కేంద్రాలు, ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, అనంతరం వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలన్నారు. వీరు సూది, సెలైన్ ,షుగరు, రక్త పరీక్షలు, గ్యాస్ పెట్టడం, హై యాంటీబయాటిక్ మందులు వాడకూడదన్నారు. వీటిని అతిక్రమించి వాడితే చట్టపరమైన కఠిన చర్యలతో పాటు ఆ కేంద్రాన్ని సీజ్ చేస్తామన్నారు .అలాగే ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అలాగే గోపాలకృష్ణ ఆసుపత్రిని తనిఖీ చేసి, వైద్యులు గోపాలకృష్ణయ్యను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీరామయ్యలు పాల్గొన్నారు.



## పేద కుటుంబంలో తండ్రికి క్యాన్సర్...
## కూతురుకు తలలో గడ్డలు.

**భార్య అనారోగ్యంతో ..వదిలేసిన కసాయి భర్త.**
**మంచానికి పరిమితమైన తల్లి...దిక్కుతోచని చిన్నారులు.**
**వైద్యం కోసం...ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు.**
**మానవత్వంతో ఆదుకోవాలని తండ్రి,కూతురు ఎదురుచూపులు.**




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** పేద వారి కుటుంబంపై విధి వక్రీకరించింది.కూలి పనులు చేసుకొని జీవనం సాగించే వారిపై ఊహించని అనారోగ్య సమస్య వచ్చి పడింది.స్తోమతకు మించి అనారోగ్యానికి గురికావడంతో దిక్కు తోచక ఆ కుటుంబం జీవచ్ఛవంలా మానవతావాదుల సాయం కోసం ఎదురుచూస్తున్నారు.రెక్కాడితే,డొక్కాడని ఆ కుటుంబానికి అనారోగ్య చిక్కు వచ్చి పడింది.పరీక్షలు చేసిన వైద్యులు ,వైద్య ఖర్చులు లక్షల్లో ఉంటుందని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు.వివరాల్లోకి వెళితే మూలం పేటకు చెందిన బాబు కూలిపనులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.కొద్దిరోజులుగా పనులు చేసి ఇంటికి వచ్చే ఆయన తరచూ నీరసంగా ఉండడంతో కుటుంబసభ్యులు డాక్టర్ వద్దకు వెళ్ళారు.వైద్యులు పరీక్షలు చేసి క్యాన్సర్ వచ్చిందని చెప్పడంతో ఆ కుటుంబం కు ఏమి పాలుపోలేదు.ఈ విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్న సమయంలోనే కూతురు సోనికి సైతం తల తిరగడంతో మళ్ళీ వైద్యులను సంప్రదించారు.వైద్యులు పరీక్షలు చేసి తలలో గడ్డలు ఉన్నాయని చెప్పారు.కలకాలం తోడు,నీడగా ఉండాల్సిన సోనీ భర్త వైద్యం చేయించే స్థోమత లేకపోవడంతో మానవత్వాన్ని మరిచి కట్టుకున్న భార్యను,ఇద్దరు చిన్నారులను వదిలి వెళ్ళిపోయాడు.ఇద్దరిని కాపాడుకోవాలని ఆ కుటుంబసభ్యులు బంధువులు,స్నేహితుల వద్ద కొంత డబ్బు తీసుకొని కొన్ని మందులు కొనుగోలు చేసి వాడుతున్నారు.రోజు,రోజుకు వారి ఆరోగ్యం క్షీణిస్తుండ డం తో దిక్కు తోచక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.ఆ కుటుంబం కన్నీటి గాథను ఎవరైనా చలించి ఆదుకుంటారని ఎదురుచూస్తున్నారు.మానవతావాదులు ఎవరైనా సహాయం చేసేవారు 9985909677 ఫోన్ పే చేసి ఆదుకోవాలని విగ్నేప్తి చేస్తున్నారు.

## శివ నందిలో పూడిక తీత పనులకు భూమి పూజ



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 11:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలోని శివ నంది ఆలయ పరిసరాల్లో ఉన్న కోనేరులో పూడికతీత పనులను చేపట్టేందుకు గాను అధికారులు గురువారం భూమి పూజ చేశారు. దేవస్థానం చైర్మన్ మద్దిగారి పుష్పరాజు దంపతులతో పూజారి భూమి పూజ చేయించారు. గ్రామీణ ప్రాంతాలలో జల సంరక్షణను పెంపొందించడానికి, చెరువులు కోనేరు ప్రాంతాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా పల్లె పుష్కరిణి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చెరువులు కోనేరులలో కూడిక మట్టిని తొలగించి నీరు నిలువ ఉండేలా చర్యలు తీసుకోవడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. కోనేరు ప్రాంతాల్లో పూడిక తీయడం వల్ల, వర్షపు నీటిని ఒడిసి పట్టడం ద్వారా చుట్టుప్రక్కల ప్రాంతాలలో భూగర్భ జలాలు కూడా గణనీయంగా పెరుగుతాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ( ఎంజిఎన్ఆర్జిఎస్ ) నిధులతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి ఈ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాగల రమణ, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరావు, ఎంపీడీవో గాయత్రి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి, ప్లాస్టర్ షేక్షావలి, మద్దిగారి భూపాల్ భాస్కర్ పంచాయతీ కార్యదర్శి సర్వేషు, సచివాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లు మేట్లు, తో పాటు శ్రామికులు పాల్గొన్నారు.



## అగ్ర దేశాల వీసాల్లో మనోళ్లదే హవా.. స్థానికుల కన్నా భారత నిపుణులకే ఎక్కువ జీతాలు.. ఎందుకంటే?

ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు భారత్ ఒక ప్రధాన కేంద్రంగా మారుతోంది. అగ్రరాజ్యం అమెరికా నుంచి యూరప్ దేశాల వరకు కీలకమైన స్కిల్డ్ వర్కర్ వీసా ప్రోగ్రామ్‌లలో భారతీయులే అగ్రస్థానంలో నిలుస్తున్నారని వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ 'డీల్' (ఐవవశ్రీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. చౌకగా లభిస్తారనే కారణంతో కాకుండా అరుదైన నైపుణ్యాల కొరత కారణంగానే కంపెనీలు భారత నిపుణులకు పెద్దపీట వేస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. నివేదిక ప్రకారం.. అమెరికా జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో భారత్ మొదటి స్థానంలో ఉండగా, యూకే స్కిల్డ్ వర్కర్ వీసాలు, యూరోపియన్ యూనియన్ (ఈయూ) బ్లూ కార్డ్‌ల జారీలో రెండో స్థానంలో నిలిచింది. యూఏఈ జారీ చేసే గోల్డెన్ వీసాలు, సాధారణ ఉపాధి వీసాల్లో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పటికే యూఏఈ మొత్తం జనాభాలో భారతీయులు 38 శాతం ఉండటం గమనార్హం. భారత నిపుణులను నియమించుకోవడంలో ఆస్ట్రేలియా (724 శాతం), యూకే (142 శాతం), అమెరికా (139 శాతం) భారీ వృద్ధిని నమోదు చేశాయి.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పలు దేశాల్లో స్థానిక ఉద్యోగులతో పోలిస్తే భారత వీసాదారులే ఎక్కువ జీతాలు పొందుతున్నారు.

# మధుమణి ఆసుపత్రి ఉచిత శస్త్ర చికిత్సల సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్

**37 వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిర కరపత్రాలు విడుదల చేసిన మంత్రి ఫరూక్**
**జులై 20 నుండి 26 వ తేదీ వరకు వారం రోజులపాటు 50 లక్షల రూపాయల విలువ చేసే 100 శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాం: డాక్టర్ మధుసూదనరావు**
**వారం రోజులు ఉచిత ఓపిడి సేవలు మరియు మందుల పంపిణీ: డాక్టర్ మణిదీప్**



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** మధుమణి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత 36 సంవత్సరాలుగా ప్రతిఏటా నిర్వహిస్తున్న ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సల ఉచిత వైద్య శిబిరం ఈ ఏడాది నిర్వహించే శిబిరం కరపత్రాలను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జూలై 20 నుండి 26వ తేదీ వరకు వారం రోజులపాటు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహిస్తున్నారు. కరపత్రాల విడుదల సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ మధుసూదనరావు సేవలు ఆదర్శనీయమని ప్రశంసించారు. నంద్యాల వైద్యులు అనేకమంది విస్తృత సేవలు అందించడం హర్షనీయమన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ మణిదీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారం రోజులలో 50 లక్షలు విలువచేసే 100 శస్త్ర చికిత్సలు నిరుపేదలకు ఉచితంగా చేస్తామని, వారం రోజులు ఉచిత ఓపిడి సేవలు మందులు కూడా ఉచితంగా అందజేస్తామని అన్నారు. తమతో పాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ ఈఎన్టి వైద్యులు చెన్నైకి చెందిన డాక్టర్ కైలాస్ స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, బెంగళూరుకు చెందిన దీపక్ హల్దిపూర్, డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ మంజునాథ్,డాక్టర్ హర్షద్, విజయవాడకు చెందిన డాక్టర్ విద్యాసాగర్, కరీంనగర్ డాక్టర్ శ్రీపతి నాయుడు, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ తేజస్వి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రోహిత్ శస్త్ర చికిత్సలు చేస్తారని, ఈ ఆపరేషన్లకు అవసరమైన అనస్తీసియా ప్రముఖ మత్తు మందు వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి డాక్టర్ వంశీ సేవలందిస్తారని తెలిపారు. కేవలం నిరుపేదలు అయిన వారికి మాత్రమే చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ తో పాటు డాక్టర్ మధుసూదనరావు, . కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, డాక్టర్ మణిదీప్ ,తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై అవగాహన సదస్సు





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 11 :** సమాజంలో జరుగుతున్న నేరాలను గురించి ఉపాధి కూలీలకు శక్తి యాప్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఉత్తరువుల మేరకు, బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలోని ఉపాధి కూలీలకు నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీమ్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు ప్రసాద్,వెంకటేశ్వర్లు, మహిళా పోలీసు లక్ష్మీదేవి శక్తి యాప్ గురించి వివరించారు. శక్తి యాప్ నంబరు 7993485111 ను తెలిపి , నేటి సమాజంలో ఆడవారిపై జరిగే అత్యాచారాలను గురించి వివరించారు. చిన్నపిల్లల పైన అత్యాచారాలు జరిగిన, బాల్య వివాహాలు జరిగే సందర్భంలో టోల్ ఫ్రీ నెంబర్ 10 98 కి ఫోన్ చేయాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు మహిళల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఎమర్జెన్సీ కాల్ 112,100 కు ఫోన్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 19 30 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రస్తుతం తాజాగా పెళ్లి పత్రిక అనే యాప్ వచ్చినచో డౌన్లోడ్ చేసుకోవద్దని, దానిని ఓపెన్ చేయరాదని తెలిపారు. ఓపెన్ చేసిన సందర్భంలో దానివల్ల కలిగే ఆర్థిక నష్టాలను గురించి ఫోక్సభ చట్టాలు నూతన చట్టాలను గురించి వివరించారు. వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి ఎవరైనా మహిళలు వేధింపులు గురవహింసకు గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ 181 కి ఫోన్ చేయాలని, మహిళల రక్షణను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పనిచేస్తుందని చెబుతూ భరోసా కల్పించారు.

పురుషులు మోటార్ సైకిల్ నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెబుతూ, మహిళలు ఇళ్లకు వెళ్లిన తర్వాత వారి అమ్మాయిల చేత మొబైల్ నందు శక్తి యాప్పు డౌన్లోడ్ చేయించాలని సూచించారు. శక్తి యాప్ డౌన్లోడ్ డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికా దేవి కూడా పాల్గొన్నారు.

# ధర్మవరంలో జరిగే 16వ అంతర్ జిల్లాల హాకీ పోటీలకు నంద్యాల జట్టు సిద్ధం




**జాతీయ స్థాయిలో రాణించి నంద్యాల పేరును దశదిశలా చాటాలని క్రీడాకారులకు పిలుపు.**
**క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్న చాణిక్య రాజు.**

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా హాకీ క్రీడాకారులు మరో ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు సిద్ధమయ్యారు. ధర్మవరంలో రేపటి (జూన్ 12) నుండి ప్రారంభం కానున్న 16వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్స్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టుకు హాకీ నంద్యాల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జెర్సీలను బహుకరించారు. జూన్ 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు ధర్మవరంలో ఈ ప్రతిష్టాత్మక హాకీ ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు వెళ్తున్న నంద్యాల జిల్లా క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్య రాజు, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్య రాజు మాట్లాడుతూ.. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని, జీవితంలో క్రమశిక్షణను అలవరుస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. నంద్యాల జిల్లా హాకీ క్రీడాకారులు ఈ టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరును దశదిశలా చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాకీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్యం రాజు, సెక్రెటరీ సునీల్ ముత్యం, జాయింట్ సెక్రెటరీ దివాకర్, ట్రెజరర్ స్టీఫెన్ మరియు టీం కోచ్ శ్రావణ్ కుమార్‌లతో పాటు వెటరన్ క్రీడాకారులు విల్సన్, కారు రవి కుమార్, రిచర్డ్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చలాన్ మెసేజ్‌తో పంజాగుట్ట పోలీసు అధికారికి సైబర్ నేరగాళ్ల షాక్

సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా, పోలీసు అధికారులను సైతం లక్ష్యంగా చేసుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) సైబర్ మోసానికి గురయ్యారు. ఆర్టీఏ చలాన్ పేరుతో వచ్చిన ఒక నకిలీ లింక్‌ను క్లిక్ చేయడంతో, ఆయన బ్యాంకు ఖాతా నుంచి రూ. 49,139 మాయమయ్యాయి. వివరాల్లోకి వెళితే, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న నరసయ్య మొబైల్ ఫోన్‌కు జూన్ 8న వరుసగా మెసేజ్‌లు వచ్చాయి. తన ప్రమేయం లేకుండానే బ్యాంకు ఖాతా నుంచి నగదు డెబిట్ అయినట్లు గమనించి ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. అంతకుముందు ఆర్టీఏ చలాన్‌కు సంబంధించి వచ్చిన ఒక మెసేజ్‌లోని ఏపీకే ఫైల్‌ను ఆయన క్లిక్ చేశారు. దీనిని ఆసరాగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు, ఆయన బ్యాంకింగ్ వివరాలను తస్కరించి ఖాతాలోని సొమ్మును కాజేశారు.




బాధిత ఏఎస్ఐ వెంటనే అప్రమత్తమై సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్, నకిలీ ఓటీపీల వంటి మోసాలపై హైదరాబాద్ పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నప్పటికీ, సాక్షాత్తు ఒక పోలీస్ అధికారి ఇలాంటి మోసానికి గురికావడం ఆందోళన కలిగిస్తోంది.

# నంద్యాల టౌన్ 32 వ వార్డు ఊడుమాల్పురం లో

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్






**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 32వ వార్డు పరిధిలోని ఊడుమాల్పురంలో "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సూరజ్ ధనుజయ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ లబ్ధిదారులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు భూమిపై పూర్తి హక్కులను కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, పారదర్శకమైన విధానంలో ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సులభంగా పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

ఆర్డీవో విశ్వనాథ్, ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , 32వ వార్డు ఊడుమాల్పురం టిడిపి ఇంచార్జి కళ్యాణ్, జ్వాలా తిరుమలేష్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానం

# నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం





### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** నంద్యాల కోటవీధిలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానానికి నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై, దేవస్థానం నూతన ధర్మకర్తలకు బాధ్యతలను స్వీకరించేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థానం చైర్మన్‌గా శ్రీ బోయ రామకృష్ణ గారు బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు పాలక మండలి సభ్యులు మురళీకృష్ణ శర్మ , రాధాకృష్ణ శర్మ , మోహన్ గుప్తా, వెంకటసుబ్బయ్య , రామ పుల్లయ్య, శిరీష, మాధవి, అనంతలక్ష్మి , రమణమ్మ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి దేవస్థానం కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలో ధర్మకర్తల మండలి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. దైవకార్యాలలో నిమగ్నమై, దేవస్థాన అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పరంగా దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవస్థానం చైర్మన్ బోయ రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి ఫరూక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి, దేవాలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు . పాలక మండలి సభ్యులందరి సహకారంతో దేవస్థానాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు , ఎన్ఎండి ఫిరోజ్, మునియా ఖలీల్ , సురేష్, ఇలియాస్, మురళీధర్, భరద్వాజ శర్మ , శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, చలం బాబు , రాజారాం , పసుపులేటి నారాయణ, శ్యాంసుందర్ గుప్తా మరియు స్థానిక రాజకీయ ప్రముఖులు, భక్తులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## అడ్మినిస్ట్రేటివ్ డిఎమ్ఇ డా. సత్యనారాయణ మూర్తి

# మెడికల్ కాలేజీ, హాస్పిటల్ తనిఖీ



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ డిఎన్ఇ డాక్టర్ సత్యనారాయణ మూర్తి గురువారం కర్నూల్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కాలేజీలోని ఎగ్జామినేషన్ సెక్షన్ ఆడిటోరియం పెండింగ్లో ఉన్న లెక్చరర్ గ్యాలరీ, స్కిల్ ల్యాబ్, నిర్మాణంలో ఉన్న ఐపి బ్లాక్ శానిటేషన్ సెక్యూరిటీ విభాగాలను పరిశీలించడం జరిగింది. అనంతరం కౌన్సిల్ హాల్ యందు వివిధ విభాగాధిపతులు ప్రొఫెసర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అత్యంత ముఖ్యమైనవి అత్యవసరంగా చేయవలసినవి పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో లెక్చరర్ గ్యాలరీ త్వరగా అందుబాటులోకి రావాలని ఐపి బ్లాక్ కనీసం రెండు ఫ్లోర్ లు అయినా అందుబాటులోకి వస్తే అనేక విభాగాలకు మేలు చేసినట్లు అవుతుంది అని ప్రిన్సిపల్ కోరడం జరిగింది. అనంతరం స్కిల్ ల్యాబ్ వద్ద మొక్కలు నాటడం జరిగింది. పీజీలకు నిర్వహిస్తున్న జిఎల్పి, జిసిపి, ఎథిక్స్ సమావేశం లో పాల్గొని వారి నిర్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్శన లో హాస్పిటల్ లో ముఖ్యమైన ఇవ్వగలన్నిటికీ హాస్పిటల్ సూపర్నెంట్ డా. కె . వెంకటేశ్వర్లు దగ్గరుండి చూపించడం సమస్యల వివరాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఇ లు డాక్టర్ కే చిట్టి నరసమ్మ, డా. కే వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధిపతులు ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి

### స్వర్ణ వార్డు కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

### రికార్డుల నిర్వహణ, ప్రజా సేవలపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....** ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని స్వర్ణ వార్డు కార్యాల సిబ్బందికి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలోని 4వ మరియు 6వ స్వర్ణ వార్డు కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ అందిస్తున్న సేవలు, నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... నవచేతన యాప్ ద్వారా నిర్వహిస్తున్న ా×-ఆధారిత ఈ సి డి స్క్రీనింగ్ కార్యక్రమం అమలు 06 సంవత్సరాల వయస్సు గల చిన్నారులలో ఆరోగ్య మరియు అభివృద్ధి లోపాల గుర్తింపు, అండర్ వెయిట్ పిల్లల వివరాలు, గర్భిణీల నమోదు, రక్తపోటు మరియు మధుమేహ పరీక్షలు, యోగాంధ్ర నమోదు ప్రక్రియ, గృహ నిర్మాణాల పురోగతి, ఈ-కేవైసీ నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు అత్యంత చేరువలో ఉండే స్వర్ణ వార్డు కార్యాలయాలు ప్రభుత్వ సేవల అందజేతలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా వెంటనే స్పందించి సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా మహిళా పోలీసు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. "గుడ్ టచ్ బ్యాడ్ టచ్" అవగాహన కార్యక్రమాల ద్వారా ఎంతమందికి అవగాహన కల్పించారో, వార్డు పరిధిలో ఉన్న టీనేజ్ బాలికల సంఖ్య ఎంత, వారికి సంబంధించిన రికార్డులు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నిస్తూ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీనేజ్ బాలికలకు సంబంధించిన సమగ్ర రికార్డులను తప్పనిసరిగా నిర్వహించి, వారి విద్య, ఆరోగ్యం, భద్రత అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాల నివారణలో ఈ రికార్డులు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్న కలెక్టర్, గ్రామ మరియు వార్డు స్థాయిలో ఉన్న సిబ్బంది ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలికల సంక్షేమం, భద్రత మరియు వారి భవిష్యత్తు అభివృద్ధి కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు ా×-ఆధారిత ఈ సి డి స్క్రీనింగ్, చిన్నారుల ఆరోగ్య మరియు అభివృద్ధి లోపాల గుర్తింపు, బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో పనిచేసే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే చిన్నారులు, బాలికల సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి భాస్కర్ నాయుడు, తహశీల్దార్ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతుల్లోనే చెత్త నిర్వహణ చేపట్టాలి

### వర్మి కంపోస్టు తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** శాస్త్రీయ పద్ధతుల్లోనే చెత్త నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గురువారం గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం యూనిట్ ను పరిశీలిస్తూ, కేవలం పేడను తీసుకొచ్చి వేయడం వర్మి కంపోస్టు తయారీ కాదని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి పని తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.. శాస్త్రీయ విధానాలను అనుసరించి వర్మి కంపోస్టు తయారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో వేరు చేసి, సక్రమంగా నిర్వహించడం ద్వారా మాత్రమే మెరుగైన పారిశుధ్య ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సంబంధిత వారిని ఆదేశించారు. శాస్త్రీయ పద్ధతుల్లో వర్మి కంపోస్టు తయారీ పై అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. జూలై మొదటి నాటికి అన్ని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలలో శాస్త్రీయ పద్ధతుల్లో వర్మి కంపోస్టు తయారీ కనపడకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డి పి ఓ భాస్కర్, గూడూరు తహసిల్దార్ వెంకటేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



### భారత సిబ్బంది ఉన్న మరో నౌకపై అమెరికా దాడి

ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న మరో వాణిజ్య నౌక దాడికి గురైంది. ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో ఈ ఘటన జరిగింది. ఈ విషయాన్ని ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం ధృవీకరించింది. ఘటనపై స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం గినియా-బిస్సావు జెండాతో ప్రయాణిస్తున్న 'జలవీర్' ట్యాంకర్‌లో భారతీయ సిబ్బంది ఉన్నారు. దానిపై దాడి జరిగినప్పటికీ అందులోని సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వారం రోజుల్లో భారతీయ సిబ్బందితో ఉన్న నౌకలపై దాడి జరగడం ఇది మూడోసారి. నిన్నే 'సెట్టెబెల్లో' అనే ట్యాంకర్‌పై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# రేపు బిఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై శిక్షణ

## ఇంటింటి సర్వే, ఓటరు ధృవీకరణపై అవగాహన

## కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీ నగర్‌లోని కర్నూలు కన్వెన్షన్ హాల్ (బైరెడ్డి ఫంక్షన్ హాల్)లో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఈ శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలను మరింత ఖచ్చితత్వంతో రూపొందించడం, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చడం, వివరాలను సరిచేయడం వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్న నేపథ్యంలో, బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహణ విధానం, ఓటరు ధృవీకరణ ప్రక్రియ, వారి బాధ్యతలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై సమగ్రంగా వివరించనున్నట్లు తెలిపారు. కావున కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నియమితులైన బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ శిక్షణకు హాజరుకావాలని తాసిల్దార్ రవికుమార్, ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు.

# అంతర్జాతీయ యోగ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్స్ త్వరగా పూర్తి చేయాలి

## ఆర్టీసీ బస్ స్టాండ్ మరియు బస్సుల ద్వారా యోగా పై విస్తృతంగా ప్రచారం , రిజిస్ట్రేషన్ జరగాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున యోగా చేసే సభ్యుల రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ యోగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ప్రకారం 4 లక్షల 62 వేల మంది యోగా చేసేవారు లక్ష్యంగా ఉన్నారని , ఆ సంఖ్యకు అధికంగా రిజిస్ట్రేషన్స్ జరగాలని వారందరూ జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యోగ కార్యక్రమం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహిస్తున్నందున అంత లోపల ప్రజలు క్యూఆర్ కోడ్ ని వినియోగించుకుని రిజిస్ట్రేషన్ చేయించు కోవడానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని యోగాలో పాల్గొనే వారి సంఖ్యను పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో జూన్ 12న పాఠశాలలు మొదలవుతాయని కావున పాఠశాలల విద్యార్థులు , అలాగే కాలేజీ విద్యార్థులను అధిక సంఖ్యలో క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేయించి వారందరూ యోగా కార్యక్రమంలో పాల్గొనే చర్యలు తీసుకోవాలని డీఈవో , ఆర్ఐఓ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశమునకు హాజరైన సంబంధిత అధికారులందరిని వారికి ఇచ్చిన లక్ష్యం ప్రకారం రిజిస్ట్రేషన్లు ఎంతవరకు చేశారు అన్న వివరాలు రాబట్టి వెంటనే రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేసి లక్ష్యం చేరుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యోగ కార్యక్రమం పై ఆర్టీసీ ద్వారా విస్తృతంగా ప్రచారం , క్యూఆర్ కోడ్ అవగాహన ద్వారా విస్తృతంగా రిజిస్ట్రేషన్లు జరగాలని ఆదేశించారు. ప్రజలు యోగాలో పాల్గొనే దానికి గాను అన్ని ఆర్ టి సి బస్టాండ్లలో క్యూఆర్ కోడ్ తో ఉన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని , అలాగే ఆర్టీసీ బస్సు లోపల బయట క్యూఆర్ కోడ్ అగుపడే విధంగా పోస్టర్లు అంటించే ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ , జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి , డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్ , ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు , ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , టూరిజం జోనల్ అధికారి లక్ష్మీనారాయణ , డి ఎస్ డి ఓ భూపతి , మెప్మా పీడీ శ్రీనివాసులు , డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , ఆర్ ఐ ఓ , డి ఈ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డుకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం చెక్కున అందజేత

## సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సదరన్ రీజియన్ హోం గార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ కర్నూలు యూనిట్‌కు చెందిన మహిళా హోంగార్డు డి. ఆంతోనమ్మ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా గురు వారం హోంగార్డ్స్ డిస్ట్రిక్ట్ కాంట్రిబ్యూషన్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 2 లక్షల ఆర్థిక సహాయ చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు కమాండ్ కార్యాలయంలో అంద జేశారు. హోంగార్డుల సంక్షేమానికి ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని హోంగార్డు కమాండెంట్ శ్రీ మహేష్ కుమార్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్ , హోంగార్డ్సు ఆర్ ఐ పోతల రాజు , ఏఆర్ఎస్ఐలు కాంతారెడ్డి , ఎం. మహే శ్వరయ్య ,ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌దానమయ్యపోలీసుసిబ్బంది మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం

# రైతుకు అధిక దిగుబడి సాధ్యం





## ప్రకృతి వ్యవసాయానికి పశుసంపదే పునాది

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతమై రైతులకు అధిక దిగుబడి లభిస్తుందని, వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యత కలిగిన దిగుబడులు సాధించడానికి సేంద్రియ వ్యవసాయం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రానికి చెందిన రైతులు శేఖర్, రామకృష్ణ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న పొలాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడటం వల్ల రైతుల ఖర్చులు పెరుగుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా పశుసంపద ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలన్నారు. ప్రకృతిలోని సమతుల్యతను కాపాడడంలో పశువుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం రైతులు యూరియా వంటి రసాయన ఎరువుల కోసం ప్రతి సీజన్‌లో భారీగా ఖర్చు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కూరగాయల సాగులో అధిక మొత్తంలో యూరియాను వినియోగిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు తమ వద్ద రెండు మేకలు, కొన్ని గొర్రెలు లేదా ఒక ఆవును పెంచుకున్నా, వాటి ద్వారా లభించే పేడ సహజ ఎరువుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు.. పశువుల పేడలో నైట్రోజన్, కార్బన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉండటంతో నేల సారవంతం అవుతుందని, పంటల పెరుగుదలకు ఇది దోహదపడుతుందన్నారు. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించలేకపోయినా, కనీసం పశుసంపదను పెంచి వాటి పేడను వినియోగించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు శేఖర్ తన పొలాన్ని సందర్శించిన కలెక్టర్ కి ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధిస్తున్న ఫలితాలను వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా గోరుచిక్కుడు ప్రధాన పంటతో పాటు పుంటికూర (గోంగూర), మెంతికూర, కొత్తిమీర, బెండకాయ తదితర అంతర పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం రూ.4 వేల పెట్టుబడితో సాగు ప్రారంభించగా, మెంతికూర మరియు కొత్తిమీర విక్రయాల ద్వారానే ఆ పెట్టుబడి తిరిగి వచ్చిందని, మిగతా పంటల ద్వారా అదనపు ఆదాయం లభిస్తోందని చెప్పారు. గోరుచిక్కుడు పంట 60 రోజుల్లోనే మొదటి కోతకు వచ్చి, వరుసగా ఏడు నుంచి ఎనిమిది కోతల ద్వారా ఖర్చులు మినహాయించి రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా ఘన జీవామృతం, సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వివిధ జీవ పదార్థాలను స్వయంగా తయారు చేసుకుని వినియోగిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకుని కనీసం మరో 20 మంది రైతులను ఈ విధానంలోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. యూరియా, డీఏపీ వంటి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పశుసంపద ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారాన్ని కాపాడటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రైతు రామకృష్ణ సాగు చేస్తున్న పొలాన్ని పరిశీలిస్తూ, అక్కడ అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను కలెక్టర్ పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు చేసిన పెట్టుబడి, నీటి వినియోగ సామర్థ్యం, ప్రకృతి వ్యవసాయం ద్వారా లభిస్తున్న ప్రయోజనాలపై రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలను సేకరించి వాటిని ఇతర రైతులకు చేరవేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

రైతుల విజయగాథలను గ్రామ స్థాయిలో ప్రచారం చేసి ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఎరువులు సరఫరా చేయాలి. గూడూరు మండల కేంద్రంలోని మన గ్రోమోర్ యూరియా షాపు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఎరువులు సరఫరా చేయాలన్నారు. ఏపీఐఎంఎస్ యాప్ ద్వారా రైతుల వివరాలను ఏ విధంగా నమోదు చేసి యూరియా సరఫరా చేస్తున్నారనే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నిన్న, మొన్న ఎన్ని బ్యాగ్ ల యూరియా సరఫరా చేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యాప్ లో ఈరోజు టెక్నికల్ సమస్య ఉన్నందున రైతుల వివరాలు నమోదు అవ్వడం లేదని డీలర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, యాప్ టెక్నికల్ ఇష్యూ గురించి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, గూడూరు తహశీల్దార్ వెంకటేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# సమర్థ పారిశుద్ధ్య నిర్వహణే స్వచ్ఛ నగరానికి పునాది





## అందుబాటులో ఉన్న వనరులతో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

## సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలోని పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడం ద్వారా స్వచ్ఛ నగర లక్ష్యాన్ని సాధించవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. గురువారం 15వ శానిటేషన్ డివిజన్ మస్టర్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్వచ్ఛతపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా మున్సిపల్ శాఖ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో వెనుకబడిన వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే తాగునీటి సమస్యపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న నిర్మల్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించి పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, పైస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంటింటి చెత్త సేకరణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అదనంగా అవసరమైన సామగ్రి, కార్మికులను అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా రహదారులను పరిశుభ్రంగా ఉంచుకుంటున్న నేపథ్యంలో ఇంటింటి చెత్త సేకరణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా నగరపాలక సంస్థపై విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

అదేవిధంగా పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమిషనర్, అక్కడ ఒకే ఒక్క సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మ్యాన్‌పవర్ సప్లయర్ సూపర్వైజర్‌కు ఫోన్ చేసి విధానంలో మార్పు తీసుకురావాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ఎం.రఘు, డిఈ నరేష్, శానిటేషన్ ఇంస్పెక్టర్ శాలిబాష, తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న ఆధునిక సాంకేతికతలు

## డా. రాజేష్ గౌడ్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**గత దశాబ్ద కాలంలో వైద్య రంగంలో చోటుచేసుకున్న సాంకేతిక అభివృద్ధి క్యాన్సర్ చికిత్స మరియు శస్త్రచికిత్సల విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని ప్రముఖ క్యాన్సర్ శస్త్రవైద్యుడు డా. రాజేష్ గౌడ్ తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికతల వల్ల రోగులకు మెరుగైన చికిత్స ఫలితాలు లభించడమే కాకుండా వారి జీవన నాణ్యత కూడా గణనీయంగా మెరుగుపడుతోందని ఆయన పేర్కొన్నారు.క్యాన్సర్ చికిత్సలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై మాట్లాడుతూ, రోబోటిక్ సర్జరీ మరియు ఫ్లోరోస్కోపిక్ గైడెడ్ సర్జరీ వంటి ఆధునిక విధానాలు చికిత్సను మరింత ఖచ్చితమైనదిగా, తక్కువ గాయాలతో కూడినదిగా మార్చాయని చెప్పారు. దీంతో రోగుల కోలుకునే సమయం కూడా గణనీయంగా తగ్గిందన్నారు.రోబోటిక్ సర్జరీ గురించి ఉన్న ఒక అపోహను నివృత్తి చేస్తూ, శస్త్రచికిత్సలను రోబోలు స్వయంగా నిర్వహించవని, సర్జన్లు రోబోటిక్ వ్యవస్థలను ఉపయోగించి అత్యంత ఖచ్చితత్వంతో ఆపరేషన్లు నిర్వహిస్తారని వివరించారు. ఈ సాంకేతికత 3డీ విజువలైజేషన్, అధిక స్థాయి జూమ్ సౌకర్యం, 360 డిగ్రీల వరకు తిరిగే ప్రత్యేక పరికరాలను అందిస్తుందని, వీటి సహాయంతో కేవలం 8 మిల్లీమీటర్ల చిన్న కోతల ద్వారానే క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయవచ్చని తెలిపారు.ఈ విధానాల ద్వారా కణితులను అత్యంత ఖచ్చితంగా తొలగించడంతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణజాలాన్ని రక్షించవచ్చని చెప్పారు. ఫలితంగా రోగులు ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండాల్సి వస్తుందని, చాలామంది శస్త్రచికిత్స జరిగిన మరుసటి రోజే ఇంటికి వెళ్లగలుగుతున్నారని తెలిపారు. అలాగే రక్త మార్పిడి అవసరం కూడా గణనీయంగా తగ్గిందన్నారు.గర్భాశయం, గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్), అండాశయ క్యాన్సర్ వంటి స్త్రీల క్యాన్సర్ల చికిత్సలో రోబోటిక్ సర్జరీ వినియోగం వేగంగా పెరుగుతోందని డా. గౌడ్ తెలిపారు. లింఫ్ నోడ్ డిసెక్షన్, రాడికల్ హిస్టరెక్టమీ వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను చిన్న కోతల ద్వారానే నిర్వహించగలుగుతున్నామని, దీంతో రోగులు కొద్ది రోజుల్లోనే సాధారణ జీవితానికి తిరిగి చేరుకుంటున్నారని పేర్కొన్నారు.పెద్దప్రేగు (కొలోరెక్టల్) క్యాన్సర్ చికిత్సలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్మార్ట్ స్టాప్లింగ్ సాంకేతికత శస్త్రచికిత్స ఫలితాలను మరింత మెరుగుపరిచిందన్నారు. పేగులను తిరిగి అనుసంధానం చేసే సమయంలో లీకేజీ ప్రమాదాన్ని ఇది తగ్గిస్తుందని తెలిపారు. అలాగే ముఖ్యమైన నరాలను రక్షించడం ద్వారా మూత్ర సంబంధిత మరియు లైంగిక సామర్థ్యాలకు సంబంధించిన శస్త్రచికిత్స అనంతర సమస్యలను తగ్గించగలుగుతున్నామని చెప్పారు. అనేక సందర్భాల్లో శాశ్వత కొలొస్టమీ అవసరాన్ని కూడా నివారించవచ్చన్నారు.ప్రోస్టేట్, మూత్రాశయం, మూత్రపిండాలు మరియు అడ్రినల్ గ్రంథుల క్యాన్సర్ చికిత్సలో కూడా రోబోటిక్ సర్జరీ అత్యంత ప్రభావవంతంగా ఉందని డా. గౌడ్ తెలిపారు. రోబోటిక్ పరికరాల సహాయంతో శరీరంలోని ఇరుకైన ప్రాంతాల్లో కూడా అత్యంత సురక్షితంగా శస్త్రచికిత్సలు నిర్వహించవచ్చన్నారు. మూత్రపిండాల క్యాన్సర్ రోగుల్లో ఆరోగ్యకరమైన భాగాన్ని కాపాడుతూ కేవలం కణితి ప్రభావిత భాగాన్ని మాత్రమే తొలగించే 'పాక్షిక నెఫ్రెక్టమీ' విధానం విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.అలాగే ఊపిరితిత్తుల క్యాన్సర్ శస్త్రచికిత్సలను కూడా ఛాతీని పూర్తిగా తెరవకుండా చిన్న కోతల ద్వారానే నిర్వహించ




గలుగుతున్నామని, దీంతో శస్త్రచికిత్స వల్ల కలిగే గాయాలు తగ్గి రోగులు త్వరగా కోలుకుంటున్నారని తెలిపారు.ప్రత్యేకించి రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఫ్లోరోస్కోపిక్ గైడెడ్ సర్జరీ ప్రయోజనాలను వివరిస్తూ, సంప్రదాయ పద్ధతుల్లో చంక భాగంలోని అన్ని లింఫ్ నోడ్లను తొలగించాల్సి వచ్చేదని చెప్పారు. దీనివల్ల చేతి వాపు, భుజం నొప్పి, కదలికల పరిమితి వంటి దీర్ఘకాలిక సమస్యలు ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు.అయితే ఫ్లోరోస్కోపిక్ గైడెడ్ విధానంలో ప్రత్యేక రంగు పదార్థం (డై) మరియు ఆధునిక ఇమేజింగ్ సాంకేతికత సహాయంతో క్యాన్సర్ ప్రభావిత లింఫ్ నోడ్లను మాత్రమే ఖచ్చితంగా గుర్తించి తొలగించవచ్చన్నారు. దీంతో ఆరోగ్యకరమైన లింఫాటిక్ వ్యవస్థను కాపాడుతూ శస్త్రచికిత్స అనంతర సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని, రోగులకు మరింత సౌకర్యవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు.

వైద్య సాంకేతికతలు మరియు కృత్రిమ మేధస్సులో జరుగుతున్న నిరంతర అభివృద్ధి క్యాన్సర్ చికిత్సను మరింత సురక్షితంగా, ప్రభావవంతంగా మార్చడమే కాకుండా రోగుల జీవన నాణ్యతను పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని డా. రాజేష్ గౌడ్ పేర్కొన్నారు.

# వశిష్ట గోదావరి వలందర్ రేవు ప్రాంగణంలో బోట్లపై ప్రత్యేక యోగా కార్యక్రమం ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు.







## "నిత్య యోగ నిత్య ఆరోగ్యం"

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ జూన్ 11నంది పత్రిక** ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం వశిష్ట గోదావరి ఒడ్డున ఉన్న వలందర్ రేవు ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ప్రకృతి సోయగాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు తదితరులు పాల్గొని స్వయంగా యోగాసనాలు అభ్యసించారు. యోగ ఇంటర్నేషనల్ అథ్లెట్ బాలం శిరీష మార్గదర్శకత్వంలో గంటన్నరపాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 1,200 మంది పాల్గొన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారు ఉత్సాహంగా యోగాసనాలు అభ్యసించారు. అనంతరం వశిష్ట గోదావరిలో బోట్లపై నిర్వహించిన యోగాసనాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అక్కడికి వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, "ఆరోగ్యం ఉన్న చోటే సంపద ఉంటుందని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ అత్యుత్తమ మార్గం అన్నారు. ప్రస్తుత కాలంలో చిన్నా, పెద్దా అందరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అలాంటి పరిస్థితులను అధిగమించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగను భాగం చేసుకోవాలి" అని సూచించారు.నరసాపురం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం యోగాను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. గత ఏడాది నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని గుర్తుచేశారు. ప్రపంచ యోగా దినోత్సవానికే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకరోజు మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో సామూహిక యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యోగాతో పాటు సైక్లింగ్ వంటి ఆరోగ్యకర అలవాట్లను ప్రజలు పెంపొందించుకోవాలని సూచించారు. పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో గోదావరి తీరంలో ఈ ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. జూన్ 14న పెనుగొండలో "టెంపుల్ యోగా" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామని, అదే రోజు ఆన్‌లైన్ యోగా కార్యక్రమం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ప్రజలందరూ ఆన్‌లైన్ లింక్ ద్వారా అనుసంధానమై ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా ఆయుష్ అధికారి శ్రీరామ్, యోగా ఇంటర్నేషనల్ అథ్లెట్ బాలం శిరీష, నేషనల్ యోగా అథ్లెట్ పి.రోహిణి, స్థానిక నాయకులు పొత్తూరి రామరాజు, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ ఆర్జీవి ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా సాధకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది.



# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక** భీమవరం పీపీ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం అన్ని రాజకీయ పార్టీల వారితో తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకి ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌను వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఎలక్షన్ సెక్షన్ ఇంచార్జి సూపరింటెండెంట్ శేఖర్, తెలుగుదేశం పార్టీ తరఫున యం.శ్యాం బాబు, జనసేన పార్టీ తరఫున బి.జయశివ, బిజెపి పార్టీ తరఫున కె.సురేంద్ర, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఖరీఫ్-2026 సాగునీట సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా నీటిపారుదల సలహా మండలి చైర్మన్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 11, నంది పత్రిక** జిల్లాలో ఖరీఫ్-2026 పంట సాగుకు రైతాంగానికి అవసరమైన సాగునీటిని ఎటువంటి ఆటంకాలు లేకుండా అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా మండలి ఖరీఫ్ 2026-27 సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, రైతులకు సాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధాంతం పర్యటన సందర్భంగా ప్రజా సానుకూల స్పందనలో నీటిపారుదల శాఖకు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన శాఖ అధికారులను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనుల పురోగతిపై ఇరిగేషన్ సర్కిల్ వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ముఖ్యంగా షట్టర్ల మరమ్మత్తులను అత్యవసరంగా చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అన్ని ప్రధాన, ఉప కాలువలు నీటి ప్రవాహానికి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 18 ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు గుర్రపు డెక్కను ఉపయోగించి కంపోస్టు తయారీ చేపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కంపోస్టు తయారీ కేంద్రాలను నీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి, ఆ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే మున్సిపల్ డ్రైనేజీ నీరు, ఇతర వ్యర్థాలు పంట కాలువల్లో కలవకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలుష్య నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, రైతులకు నిరంతర సాగునీటి సరఫరా కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశమని పేర్కొన్నారు. మున్సిపల్ డ్రైనేజీ నీటిని నేరుగా పంట కాలువల్లోకి వదలడం అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల తాగునీటి వనరులు, పర్యావరణం కలుషితమవడంతో ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.డెల్టా ప్రాంతంలో కాలుష్య ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందని, దీనిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తాగునీరు, వాతావరణ కాలుష్య నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, పంట కాలువల్లోకి డ్రైనేజీ నీరు చేరకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కె.మురళీకృష్ణరాజు, వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. అలాగే నీటిపారుదల శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్, ఈఈ యు.రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నరసాపురం సబ్ డివిజన్ డీఈ సీహెచ్ వెంకటనారాయణ, తణుకు సబ్ డివిజన్ డీఈ శ్రీనివాస్, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డీఈ కె. ధర్మజ్యోతి, భీమవరం డ్రైన్స్ ఈఈ సత్యనారాయణ, జిల్లాలోని జేఈలు, ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో గురువారం ఎలైట్ యాంటీ నారకోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట( ఈగల్) పై జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అజ్మీతో కలిసి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దని అన్నారు. యువతకు పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్, గంజాయి వంటి ప్రాణాంతకర ముత్తుపదార్థాల వినియోగంపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ మత్తుపదార్థాల ఎగుమతి, వినియోగం జరగకుండా పటిష్టమైన బందోబస్తులను ఏర్పాటు చేయాలని అన్నారు. కళాశాలలు, పాఠశాలలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనేది కేవలం ఒక స్లోగన్ మాత్రమే కాదని, జీవితాన్ని కాపాడుకునే ఒక మార్గదర్శక సూత్రం అని అన్నారు. తాత్కాలికమైన ఉపశమనం కోసం డ్రగ్స్ వైపు వెళితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. దీనివలన ఆరోగ్యం, కుటుంబం, కెరీర్, మానసిక ప్రశాంతతకు దూరమై జీవితం అంధకారంలోకి వెళ్ళిపోతుందని అన్నారు. యువత గంజాయి, మద్యపానం, ధూమపానం వంటి వ్యసనాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడానికి "ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్" అత్యంత చురుగ్గా పనిచేస్తోందని అన్నారు. కళాశాలలు, పాఠశాలల వద్ద ఎవరైనా డ్రగ్స్ ను వినియోగించిన, విక్రయించినట్టు పట్టుబడిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అద్నాన్ నయీమ్ అజ్మి మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం 'ఈగిల్' విభాగాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. జిల్లా పరిధిలో మత్తు పదార్థాలు వినియోగించే, విక్రయించే అసాంఘిక శక్తులపై ఎప్పటికప్పుడు పరివేక్షించడం జరుగుతున్నదని అన్నారు. జనసంచారం లేని ప్రాంతాలను గుర్తించి డ్రోన్ల సహాయంతో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. యువతలో ముత్తు పదార్థాల వినియోగం వాటి దుష్పరిణామాల పై కళాశాలలు, బహిరంగ ప్రదేశాలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయటం జరుగుతున్నదని అన్నారు. ఎవరైనా వ్యక్తులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలను తరలిస్తూ పట్టుబడితే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగానికి సంబంధించి ప్రజలు ఎలాంటి సమాచారమైనా అందించడానికి ఈగిల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి చెప్పవచ్చని అన్నారు. అట్టి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. యువతకు మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. నరసాపురంలో డి ఎడిక్షన్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీతో కలిసి సంయుక్తంగా "నో డ్రగ్స్ - నో టెన్షన్స్" ఇదే మీ సక్సెస్ మంత్రం అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు, తాడేపల్లిగూడెం డిఎస్పి విశ్వనాథం, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. నారాయణ, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశాకిరణ్, ఈగల్ సీఐ ఎం.రవీంద్ర, భీమవరం వన్ టౌన్ సిఐ రమేష్, భీమవరం సిసిఎస్ సీఐ డి. రాంబాబు, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు



## ప్రజలకు అందుబాటులో పరిపాలన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 11, నంది పత్రిక** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జూన్ 12న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. భీమవరం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి శుక్రవారం ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆచంట నియోజకవర్గంలో నాలుగు విడతలుగా నిర్వహించిన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, అందిన వినతులను పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అదే విధంగా భీమవరం నియోజకవర్గంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజల సమస్యలపై అక్కడికక్కడే స్పందించి తగిన సూచనలు, చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే అన్ని శాఖల అధికారులు ఉదయం 9.30 గంటలకే భీమవరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం, సమయపాలనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

## యోగాంధ్ర2026 రిజిస్ట్రేషన్లు లక్ష్యం మేరకు వేగవంతంగా పూర్తి చేయాలి

**యోగాంధ్ర థీమ్‌పై విద్యార్థులకు పోటీలు నిర్వహించాలి**

**జూన్ 14న పెనుగొండలో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక** జిల్లాలో యోగాంధ్ర2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలతో విస్తృత స్థాయిలో రిజిస్ట్రేషన్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులతో యోగాంధ్ర2026 కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 4.5 లక్షల మంది పౌరులతో యోగ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యోగ కేంద్రాలు, యోగపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జూన్ 7 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల నేపథ్యంలో జిల్లాలో గ్రామ, మండల, పురపాలక సంఘాల స్థాయిలో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జూన్ 14న పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో 2,500 మందితో, జూన్ 19న స్పోర్ట్స్ అథ్లెటిక్స్ మైదానంలో 1,500 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో మెగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గ్రామ, మండల, డివిజన్ స్థాయిలలో యోగాసనాలు, క్విజ్, పెయింటింగ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్ర2026ను జిల్లాలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.

## ఈనెల 17న ప్లేస్మెంట్ డ్రైవ్ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ చదవడం నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక** భీమవరంలోని గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ నందు జూన్ 17 న నిర్వహించే క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ను (ఉద్యోగ దిక్సూచి) ప్రభుత్వ ప్రైవేటు మరియు ఐటిఐ లో ట్రేడ్లు పూర్తి చేసుకుని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారుసూచించారు. గురువారం భీమవరం కలెక్టరేట్ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ విద్యార్థులకు యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా గవర్నమెంట్ ఐటిఐ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే భీమవరం గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ నందు ఈ నెల 17వ తారీఖున క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 25 ప్రముఖ కంపెనీలతో పాటు, మరికొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలలో మొత్తం 800+ లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, 15 - 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు. కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్ల 9640630969/ 9492885556 /9618382542. సంప్రదించాలని తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్, గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వరరావు సి ఎస్ వైపి- ఏం.కిషోర్ రెడ్డి , గవర్నమెంట్ ఐటిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి






**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం బ్యూరో చీఫ్ జోన్ 11 నంది పత్రిక** అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భీమవరం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాలులో భీమవరం నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఖచ్చితత్వంతో, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే బీఎల్ఓలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని కోరారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలు లేదా సమస్యలను వెంటనే ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) సహకారంతో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరిచేందుకు రెండవ శనివారం, ఆదివారం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బూత్ లెవల్ ఏజెంట్ల సహకారంతో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు నిర్వహించనున్న ఇంటింటి సర్వేను పారదర్శకంగా, నిష్పాక్షికంగా చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయడంతో పాటు, డూప్లికేట్ నమోదులు, మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా స్వచ్ఛత, ఖచ్చితత్వం ఎన్నికల వ్యవస్థకు ఎంతో కీలకమని పేర్కొన్న జాయింట్ కలెక్టర్, క్షేత్రస్థాయిలో ఎక్కడా పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికల సంఘం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరవాసరం తహసీల్దార్ ఎ.వి. రామాంజనేయులు, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, తహసీల్దార్లు రావి రాంబాబు తదితర అధికారులు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం నిరంతరాయంగా సేవలందిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ





**శ్రీశైలం జూన్ 11(నంది పత్రిక)** భారతదేశ ప్రధానమంత్రి గారు సుదీర్ఘకాలం పాటు 4399 రోజులు ప్రధానిగా దేశానికి సేవలందించి,భారత రాజకీయ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన నాయకుడిగా నిలిచిన సందర్భంగా,శ్రీశైల మహాక్షేత్రంలోని పంచముఖి లింగం వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించబడినట్లు భారతీయ జనతా పార్టీ శ్రీశైలం మండల అధ్యక్షులు చదువుల శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు,భగవంతుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, దేశాభివృద్ధి మరియు ప్రజాసేవలో మరిన్ని నూతన అధ్యాయాలు లిఖించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ,ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింతగా పెంచుతున్న ప్రధాని నరేంద్ర మోదీ గారు మరింత కాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు చంద్రకళ,గోదా ఆనంద్,గణేష్ మల్లీ, జింకల ఆంజనేయులు,రామకృష్ణ, రంగా,మాల్యాద్రి,కోట మస్తాన్, కాంచన వెంకటేశ్వర్లు, చిత్రాల శివసాయి,భాస్కర్, శ్రీను,మద్దయ్య, రాఘవరెడ్డి,సుబ్రహ్మణ్యం, జగదీష్ తదితర కార్యకర్తలు పాల్గొని ప్రధాని మోదీ గారి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం మరియు దేశ శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేశారు.



## సమరసత సేవా ఫౌండేషన్ కర్నూలు విభాగ్ మహిళా అభ్యాస వర్గ సమావేశం

**నంద్యాల ప్రతినిధి జూన్ 11 (నంది పత్రిక):-** సమరసత సేవా ఫౌండేషన్ కర్నూలు విభాగ్ మహిళా అభ్యాస వర్గ నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో చౌడేశ్వరి మాత దేవస్థానం సన్నిధిలో 10,11తేదీలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నంద్యాల కర్నూలు జిల్లాలలోని మండలాల మండల కన్వీనర్లు 40 మండలాల నుండి 60 మంది పాల్గొన్నారు. గ్రామాలలో గుడి కేంద్రంగా ఏం చేయాలి,హిందువులలో ఏ విధంగా చైతన్యం తీసుకురావాలని విషయంపై అభ్యసించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నగర సంకీర్తన నందవరం పురవీధుల గుండా గ్రామస్తుల కలుపుకొని వంద మందితో నగర సంకీర్తన, సత్సంగం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంత సహ కన్వీనర్ ముద్దు సాయిరాం, ఈశ్వర్ రెడ్డి, జోగయ్య శర్మ, రెండు జిల్లాల జిల్లా ధర్మ ప్రచారకులు, జిల్లా కన్వీనర్లు మహిళా కన్వీనర్లు పాల్గొన్నారు.



## బడిబస్సు భద్రత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు



**డోన్. జూన్ 11 . (నంది పత్రిక ):** ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు, గత రెండు నెలలుగా అన్ని పాఠశాల బస్సులకు భద్రతా ప్రమాణాల తనిఖీలు నిర్వహించుటకు పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు మోటారు వాహనముల తనిఖీ అధికారి క్రాంతికుమార్ తెలిపారు.డోన్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 76 పాఠశాల బస్సులు ఉండగా, వాటిలో 61 బస్సులు తనిఖీలకు హాజరై సహకరించాయన్నారు.ఒక బస్సు పూర్తిగా పనికిరాని స్థితిలో ఉండటంతో దానిని స్క్రాప్‌కు పంపవలసిందిగా ఆదేశించారు.మిగిలిన 60 బస్సులలో 23 బస్సులకు భద్రతా పరమైన లోపాలు గుర్తించబడగా, వాటిని సరిచేయుటకు నోటీసులు జారీ చేసి 7 రోజుల గడువు ఇవ్వబడింది.అందులో కేవలం 4 బస్సులు మాత్రమే లోపాలను సరిచేసి సమాచారం అందించాయి. మిగిలిన బస్సులు కూడా తమ భద్రతా లోపాలను సరిచేసి తిరిగి తనిఖీ హాజరైయిన అనంతరం మాత్రమే విద్యార్థులతో బస్సులను నడపవలెను.ఈ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, భద్రతా ప్రమాణాల తనిఖీలకు హాజరు కాని 16 బస్సులపై, అలాగే గుర్తించిన భద్రతా లోపాలను సరిచేయకుండా నడుపబడుతున్న ఇతర బస్సులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని మోటారు వాహనముల తనిఖీ అధికారి క్రాంతికుమార్ అన్నారు.విద్యార్థుల రవాణా కోసం ఉపయోగించే పాఠశాల బస్సులు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించే బస్సులు మరియు సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేసారు.

## దేవస్థానాల అభివృద్ధిపై అసత్య ప్రచారం తగదు: మంత్రి ఎన్ఎండీ ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** ప్రమదనందీశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తీవ్రంగా ఖండించారు. గురువారం నాడు జరిగిన బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, మతపరమైన అంశాలపై బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి విష ప్రచారాలకు పాల్పడే వారు జాగ్రత్తగా ఉండాలని, అభివృద్ధిని అడ్డుకునే చర్యలను సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు కనీస వసతులు కల్పించడంతో పాటు, అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. దేవస్థానాన్ని అన్ని విధాలా ఆధునీకరించి, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది పత్రిక

శుక్రవారం 12 - 06 -2026

# ఎస్ఐఆర్ - 2026 కార్యక్రమాన్ని పారదర్శకంగా,

# పకడ్బందీగా నిర్వహించాలి..!

### స్పెషల్ ఇంసెంటీవ్ రివిజన్ 2026 శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంసెంటీవ్ రివిజన్ 2026) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించి అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఓటరు జాబితా అత్యంత కీలకమైనదని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి దశను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో.. స్పెషల్ ఇంసెంటీవ్ రివిజన్ 2026 పై ఎస్ఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడీటీలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై పీక్లు సూచనలిచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 325, 326తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం1950, ఓటర్ల నమోదు నిబంధనల ఆధారంగా ఓటరు జాబితాల తయారీ, సవరణలు చేపట్టాల్సి ఉంటుందని వివరించారు.

తరచూ ప్రజల వలసలు, ఒకే వ్యక్తి పేర్లు పలు ప్రాంతాల్లో నమోదు కావడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు తొలగించబడకపోవడం, విదేశీ పౌరుల అక్రమ నమోదు వంటి సమస్యలను నివారించేందుకే ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఎన్యూమరేషన్ దశలో బీఎల్‌వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూర్తి చేసిన ఫారాలను స్వీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఇంటికి తాళం వేసి ఉంటే మూడు సార్లు సందర్శించి ఫారం అందించే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటరు సేవల పోర్టల్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఫారాలు సమర్పించుకునే అవకాశం కల్పించబడిందన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అనంతరం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపట్టాలని, ఒక్క పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను నమోదు చేయాలని చెప్పారు.డ్రాఫ్ట్ జాబితా ప్రచురణ తర్వాత ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మ్యాపింగ్ లేని ఓటర్లు, లాజికల్ డిస్క్రిపెన్సీలు ఉన్న కేసులు, డిక్లరేషన్ సమర్పించని వారికి నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించాలని పేర్కొన్నారు. ఓటర్లను మ్యాప్డ్, అన్‌మ్యాప్డ్ వర్గాలుగా విభజించి పరిశీలిస్తామని, గత ఓటరు జాబితాలతో సరిపోలిన వారి వివరాలు సులభంగా ధృవీకరించబడతాయని, అనుమానాస్పద లేదా అసంగత వివరాలున్న వారికి విచారణ అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జనన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణ విధానం అమలులో ఉంటుందని, 1987 జూలై 1కు ముందు జన్మించిన వారు తమ పత్రాలు మాత్రమే, ఆ తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రుల వివరాలతో కూడిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఆధార్‌ను కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణిస్తారని, జనన తేదీ లేదా నివాస ధృవీకరణ పత్రంగా పరిగణించబోమని స్పష్టం చేశారు.ఎటువంటి అర్హ ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా, అలాగే అనర్హులు జాబితాలో చేరకుండా అన్ని స్థాయిల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరి పేరు తొలగించే ముందు లేదా దరఖాస్తు తిరస్కరించే ముందు తప్పనిసరిగా విచారణ నిర్వహించాలని, తుది ఓటరు జాబితా ప్రచురణ అనంతరం అప్పీల్‌కు కూడా అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, కడప, బద్వేలు ఆర్డీవోలు మురళి, చంద్రమోహన్, ఎస్డీసి హరి ప్రసాద్, డిప్యూటీ కాలెక్టర్లు రంగస్వామి, శివరామిరెడ్డి, ఎస్ఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడీటీలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## డి ఎఫ్ ఓ ను ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈవో సాయి జయచంద్రారెడ్డి మరియు ఆలయ ఛైర్మన్ నాగేంద్ర.



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఫారెస్ట్ అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ ను డీఎఫ్ఓ ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం యొక్క విశిష్టత గురించి అధికారికి తెలియజేయడం జరిగింది. గుడికి వచ్చేభక్తులు పెరుగుతుండడంతో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడానికి అలాగే ఆలయ అభివృద్ధికి ఫారెస్ట్ అధికారులు సహకరించాలని ఆలయ ఈవో ఆలయ చైర్మన్ డియఫ్ఓ గారిని కోరడం జరిగింది ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ గారు కూడా సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధి పనులకు కృషి చేస్తామని తెలిపారు.

# యోగ ఆరోగ్య సంజీవని

**నంది పత్రిక :** శరీర మనసుల బంధం
యోగం నిత్యం చేస్తే తీరును రోగం
ప్రాణాయామపు శ్వాసల వేగం అందించునులే
కొండంత బలం ఆసనములతో
కాయముకరుగునుఆందోళనలన్నీ దూరం
జరుగును
శ్వాసపై ధ్యాసతో మనో స్థిరత్వం
సిద్ధించునుధ్యానం మెదడుకు చోదక శక్తి
జ్ఞాపక శక్తి సామర్థ్యాలు
ఉత్తేజితమై నిర్మలత్వం
నిర్మాణమై చైతన్యం జనిస్తుంది
ఆరోగ్యపు బాటలోముందుకు
సాగుదాం ఆరోగ్యభారత్ ను
నిర్మిద్దాం.నిత్య సూర్యనమస్కారాల సాధన
తోడుగా ఆలస్యం వదిలి సాగాలి.యోగాలో
ముందుగా
రక్త ప్రసరణ సాగును చక్కగా
కండరాలన్నీ కదులును మెత్తగా
నరముల బలహీనత తగ్గును
నిశ్చలతత్వం చెంతకు చేరును
ఆయుషును పెంచే అమృత
యోగం శరీర ఆకృతికి
ఆనందాన్నిచే అద్భుత మార్గం
యోగ ధ్యానంతోఒత్తిడి
మాయం మనోల్లాసం వికసిస్తుంది.యోగ
సాధనతో శరీర మానసిక ఉత్సాహం ఉల్లాసం
ఉరకలు వేస్తుందిఉదయం యోగ
జగతికిఅమృతకావ్యంకావాలి.ప్రతిఇంటా
యోగా ధ్యానంనిత్య కృత్యం కావాలి.2026
అంతర్జాతీయ యోగ దినోత్సవం థీమ్
ఆరోగ్యకరమైన వృద్ధాప్యంకోసం
యోగావయసుపై బడిన లొంగని ధీరత్వం
అందించును.మనకు
యోగామృతంఆరోగ్యకరమైన వృద్ధాప్యమే ఈ
ఏటి నినాదంనిత్య సాధనతో లభించును
నవయవ్వన ఉత్తేజం రోగాల మందులకై
వెతుకద్దు
నిత్య యోగయేఆరోగ్య సంజీవని
జూన్ ఇరవైఒక్కటవ తేదీన
ప్రపంచమంతా ఒక్కటైనవేళ
అంతర్జాతీయ యోగా దినోత్సవం
మన భారతీయ సంస్కృతి
వైభవాన్ని వసుదైక కుటుంబకం
భావాన్నివిశ్వవ్యాప్తంచేద్దాం.విశ్వమంతా
యోగ నినాదం జీవన విధానమై అందించును
మానవాళికి ఆరోగ్యం
జాతిమతబేధాలన్నీమరిచిసాగుదాం.యోగ
బాటలో అందరికి ఆరోగ్యం అందించే యోగ
ధ్యానమే జీవనశైలిగా ముందుకు
సాగుదాంయోగ ధ్యాన యజ్ఞంలో
భాగస్వాములమైఆరోగ్య భారత్ ను
ఆవిష్కరిద్దాం.నేదునూరి కనకయ్య అత్తాపూర్
యోగ సెంటర్ అడ్వైసర్ హైదరాబాద్.



# ఉక్కు కర్మాగార నిర్మాణ పనులకు రంగం సిద్ధం..!





### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన

**జమ్మలమడుగు, బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక:** సీమవాసుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి జిల్లాలో అతి త్వరలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని సున్నపురాళ్ళ పల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉక్కుకర్మాగారం శిలాఫలకం వేసిన ప్రాంతాన్ని.. గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, ఆ కంపెనీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో.. 3500 ఎకరాల్లో రూ.8,800 కోట్లతో 30 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులకు మూడేళ్ల క్రితం శిలాఫలకం వేయడం జరిగింది. అయితే.. ఈ కర్మాగార నిర్మాణం తొలిదశ కూడా ప్రారంభం కాకపోవడంతో... ఈ ప్రాంతవాసుల కలను సాకారం చేసే దిశగా త్వరలో పరిశ్రమ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో.. రాష్ట్రంలో దేదీప్యమానంగా వెలుగులు నింపే ప్రయత్నం జరుగుతోందని, అందులో భాగంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డితో కలిసి జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ప్రతినిధులతో కలిసి సున్నపురాళ్ల పల్లె సమీపంలో శిలాఫలకం వేసిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో జిందాల్ గ్రూపు సంస్థకు గత ప్రభుత్వం దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన భూములను కేటాయింపు, ఒప్పందాలు, ప్రస్తుత పరిస్థితులు, పరిశ్రమ నిర్మాణానికి కావాల్సిన అనుకులతలు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మొదలైన అంశాలపై కంపెనీ ప్రతినిధులతో చర్చించడం జరిగిందన్నారు.

కాగా... అతి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే దిశగా ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత సన్నాహక ఏర్పాట్లలో భాగంగా.. ముఖ్యమంత్రి రాక కోసం ప్లాంట్ సైట్ ప్రాంతంలో ఉన్న రెండు హెలిపాడ్ల స్థితిగతులను, మిగతా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే, జేఎస్ డబ్ల్యూ ప్రతినిధులతో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ కర్మాగారం నిర్మాణం కార్యరూపం దాల్చితే.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వడం, వేలాది మంది యువతకు మెండైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ప్లాంట్ యాజమాన్యంతో కలిసి.. కర్మాగారం కోసం భూములు ఇచ్చిన సున్నపురాళ్ళపల్లె, సిరిగాపల్లె, పెద్దలూరు గ్రామ రైతులతో స్థానిక రైతులతో.. జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం స్థానిక గ్రామస్థులకు న్యాయపరమైన నిర్ణయాలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా లబ్ధిచేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్డబ్ల్యు స్టీల్స్ ప్లాంట్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పూరి, బిజినెస్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ బేడీ, టెక్నీకల్ హెడ్ పురుషోత్తం ప్రసాద్, లైజనింగ్ కార్పోరేట్ హెడ్ కనకరావు, హెచ్ఆర్ హెడ్ ఏ. సుదర్శన్, ప్రాజెక్టు హెడ్ షేక్ నూరుల్, ఇంచార్జి ఆర్డీవో చిన్నయ్య, ఎపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర 2047 పీ4 పేదరిక నిర్మూలన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు.



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక** స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాల్లో ఒకటైన పేదరిక నిర్మూలన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ లో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన మరియు ఆర్థిక సాధికారత ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించబడ్డాయని ఆమె పేర్కొన్నారు. ఈ లక్ష్యాల సాధనలో భాగంగా అమరా హాస్పిటల్, తిరుపతి ఆధ్వర్యంలో నర్సింగ్ అసిస్టెంట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో ఆసక్తి కలిగిన యువతకు నాణ్యమైన శిక్షణతో పాటు భవిష్యత్తులో స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందని వివరించారు. కార్యక్రమం ముఖ్యాంశాలు 2 సంవత్సరాల సమగ్ర శిక్షణ శిక్షణ కాలంలో నెలవారీ స్టైపెండ్ ఆధునిక వైద్య సదుపాయాల్లో ప్రాక్టికల్ అనుభవం శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన యువతకు ప్రాధాన్యతఅర్హతలు 8వ తరగతి ఉత్తీర్ణత వయస్సు: 16 20 సంవత్సరాలు - సేవాభావం మరియు నేర్చుకోవాలనే ఆసక్తితిరుపతి నియోజకవర్గంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య రంగంలో తమ కెరీర్‌ను నిర్మించుకోవాలని కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: టీమ్ రాజశేఖర్ 88867 47853

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి




### ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని

**మహానంది, జూన్ 11 )నంది పత్రిక):-** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అధికారులను ఆదేశించారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ..అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో మండలంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు.గ్రామాల్లోని నెలకొన్న వీదిదీపాలు , డ్రైనేజీ, పలు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ.. గ్యాస్ సరఫరా చేయడంపై ఏజెన్సీలపై ఫిర్యాదులు కూడా అందాయని, సకాలంలో డెలివరీ చేయమని వారిని కూడా హెచ్చరించడం జరిగిందన్నారు. 25 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేస్తే ఏడు రోజుల తర్వాత మనకు ఒక ఓటిపి వస్తుందని ఆ ఓటీపీ ఆధారంగా 32 రోజుల్లో ఒక గ్యాస్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. జూలై 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 14 నుంచి ఇంటి దగ్గరికి బీఎల్వోలు వస్తారని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు.

మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..వాతావరణంలో ఎల్నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి పంటల ప్రణాళిక మార్చుకోవాలని ఏవో నాగేశ్వర్ రెడ్డి సూచించారు.రైతులు యూరియా వాడకం తగ్గించాలని, ఎరువుల కోసం యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కౌలు రైతులు ప్రభుత్వ పొందాలంటే తప్పనిసరిగా కార్డు తీసుకోవాలన్నారు.మండల విద్యాశాఖ అధికారి గ్రామసుబ్బయ్య మాట్లాడుతూ.. పాఠశాలల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా విద్యార్థులకు అందాల్సిన వస్తువులన్నీ ఇప్పటికే పాఠశాలకు చేర్చామన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో తీసుకొని అందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుంచెపు లక్ష్మి నరసమ్మ,జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఏవో శ్రీనివాసరెడ్డి,ఏపీవో తిరుపాల్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత,డీఆర్వో హైమావతి , డాక్టర్ భగవాన్ దాస్,డిప్యూటీ ఎంపీడీవోలు సంజీవ కుమార్,భార్గవి లత,ఏఎస్ ఐ మౌలాలి,తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని వీర్ కు ఎంపికైన గ్రామీణ విద్యార్థి.

**చాగలమర్రి జూన్ 11 నంది పత్రిక** మండల పరిధిలోని శెట్టివీడు గ్రామానికి చెందిన గ్రామీణ విద్యార్థి తలారి నరసింహుడు 2025 -26 న గుంటూరులో జరిగిన అగ్ని వీర్ ర్యాలీలో పాల్గొని ఎంపికయ్యాడని చాగలమర్రి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థి నరసింహుడు, విద్యార్థి తండ్రి నరసింహుడు ప్రధానోపాధ్యానికి ఎంపికైన విషయం తెలియజేశారు. ఎంపికైన విద్యార్థి నరసింహుని ఉపాధ్యాయులు అభినందించారు. 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చాగలమర్రి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడని హెచ్ఎం జీవయ్య తెలిపారు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినప్పటికీ వారి ఆశయానికి కృషిచేసి సైకునికుడిగా ఎంపికయ్యాడని తెలిపారు. భారతదేశానికి సమగ్ర సేవ అందించేందుకు సైనికుడిగా ఎంపిక కావడం చిన్ననాటి నుండి ఆసక్తి ఉండేదని విద్యార్థి తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో శిక్షణ ఇస్తారని తెలిపారు. పాఠశాలలో చదివిన ఇడమడకకు చెందిన విద్యార్థి, చాగలమర్రిలోని శెట్టి వీడు బస్టాండ్ నందు , పెద్దమ కాణం వీధిలో మరొకరు ఎంపిక కావడం జరిగిందని విద్యార్థి తెలిపారు. విద్యాబుద్ధులతోపాటు, క్రమశిక్షణ నేర్పి ఎంతోమందిని భావి తరాలకు మంచి పౌరులుగా తీర్చి దిద్దారని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.



## దస్తగిరి స్వామికి ఫాతేహాల్ సమర్పించిన మాజీ ఎమ్మెల్యే, సోదరులు



**అవుకు జూన్ 11నందిపత్రిక** అవుకు మండలం రామవరం గ్రామం దస్తగిరి స్వామి ఉర్సు మహోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి కార్యక్రమం లో సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,నిచ్చెనమెట్ల గోపాల్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,రామవరం మనోహర్,కునుకుంట్ల రామన్న, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాటీ లివర్ పై అవగాహన

### -డాక్టర్ వసీం హుస్సేన్ రజా



**కర్నూలు ప్రతినిధి. జూన్ 11 . (నంది పత్రిక ):** ఫ్యాటీ లివర్ పై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని డాక్టర్ వసీం హుస్సేన్ రాజ షేక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ రెండవ గురువారము వరల్డ్ ఫ్యాటి లివర్ డే ను నిర్వహిస్తున్నారని అన్నారు. ఫ్యాటీ లివర్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. తొలి దశలోనే ఫ్యాటీ లివర్ అనారోగ్యానికి గమనించి ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మంది ఈ ఫ్యాటీ లివర్ తో బాధపడుతున్నారని అన్నారు.ఫ్యాటీ లివర్ తో బాధపడుతున్న వారు డాక్టర్ సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిత ఆహారం , మంచి నిద్ర, ఆరోగ్య సూత్రాలతో ఫ్యాటీ లివర్ను జయించవచ్చు అన్నారు.

## భూమి రీ సర్వే పారదర్శకంగా జరగాలి .. సీపీఐ



**బనగానపల్లె జూన్ 11నందిపత్రిక** బనగానపల్లె నియోజకవర్గంలోని మండలాల్లో గ్రామాల్లో జరుగుతున్న భూ రీ సర్వే పారదర్శకంగా జరగాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య అన్నారు .గురువారం శివయ్య మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే చేస్తున్న అధికారులు ప్రక్కనున్న ఉన్న భూ యజమానులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూ సర్వే చేయడంవలన ప్రక్కనున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే సర్వే చేస్తున్న సందర్భంలో గ్రామ వీఆర్ఏ లు వుండరు అధికారులు ఒకరినో ఇద్దరినో గ్రామస్తులను వెంటేసుకొని సర్వేలు చేసి వెళు న్నారు ఒకవైపు నుంచి వచ్చేటప్పుడు ఆ భూమి యజమాని లేకున్నా సర్వే చేసుకుని వెళ్తున్నారు దింతో గ్రామాల్లో రైతులు ఇది ఎందుకు చేస్తున్నారో ఎట్ల చేస్తున్నారో మాకు ఏం అర్థం కావడం లేదు అని ఆందోళన చెందుతున్నారని అన్నారు అధికారులను మాకు నోటీసులు ఇవ్వలేదని అడిగితే గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ కు ఇచ్చామని చెప్తున్నారు ఏరోజు ఎక్కడ పొలం సర్వే చేస్తున్నారో తెలియకుండా అయోమయానికి గురి చేస్తున్నారు కావున అధికారులు రైతుల పై దృష్టి ఉంచి రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నోటీసులు ఇచ్చిన తర్వాతే రీ సర్వే చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా విజ్ఞప్తి చేస్తున్నాం ఇది ఇలా కొనసాగితే ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11 నంది పత్రిక** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. గురువారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. అలాగే ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



## యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలి ఏవో నాగేశ్వర్ రెడ్డి





### బుక్కాపురంలో ఎరువులు, పురుగు మండల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**మహానంది, జూన్ 11 (నంది పత్రిక):-** డీలర్లు రైతులకు ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు పంపిణీ చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏవో మాట్లాడుతూ..డీలర్లు ఏపీఏఐఎంఎస్ యాప్లో అమ్మిన స్టాకు వివరాలు, ఈపాస్ మిషన్లో నమోదు చేసిన స్టాకు వివరాలు ఒకే విధంగా ఉండాలని, ఎటువంటి వ్యత్యాసాలు ఉండరాదని హెచ్చరించారు.రైతులు ఈ యాప్ ద్వారా మాత్రమే యూరియా మరియు డిఏపి ఎరువులు కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.రైతు వేసిన పంట, విస్తీర్ణం ఆధారంగా మూడు విడతల్లో దశలవారీగా రైతులకు యాప్ ద్వారా ఎరువులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను స్టాక్ రికార్డులో నమోదు చేయాలని, ఎరువుల నియంత్రణ చట్టానికి లోబడి వ్యాపారం చేయాలన్నారు. ఏమైనా వ్యత్యాసాలు ఉంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఖరీఫ్ 2025లో పంట నమోదు చేసిన రైతుల వివరాల ఆధారంగా యూరియా,డిఏపి ఎరువులు అందజేస్తామన్నారు.కొత్తగా సాగుదారులు ఎవరైనా ఉంటే రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని, తద్వారా యూరియా,డిఏపి ఎరువులు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అధికంగా యూరియా ఎరువులు వాడడం వల్ల భూసారం కోల్పోయి పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందన్నారు. పచ్చి రొట్ట పైరు అయ్యిన జీలుగను విరివిగా రైతులు సాగు చేయాలని, జీలుగ విత్తనాలు రైతు సేవా కేంద్రం నందు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని, రైతులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డోన్‌లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

### వైఎస్సార్సీపీకి భారీ షాక్.. టీడీపీలో చేరిన 300 కుటుంబాలు!







**నంది పత్రిక-ప్యాపిలి** ప్యాపిలి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో ప్యాపిలి మండలం పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 300 కుటుంబాలు వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ప్యాపిలి మండలంలోని పెద్దపొద్దిళ్ల గ్రామంలో శనివారం అత్యంత వైభవంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రాపల్లె, చిన్నపొద్దిళ్ల, పెద్దపొద్దిళ్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తమ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం వారు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, యువ నాయకులు శ్రీ కోట్ల రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో పసుపు కండువా కప్పుకుని అధికారికంగా టీడీపీలో చేరారు. పెద్దపొద్దిళ్ల గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు కమతం భాస్కర్ రెడ్డితో పాటు దాదాపు 15 గ్రామాలకు చెందిన ముఖ్య నేతలు, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సాదరంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

**అభివృద్ధికి ఆకర్షితులమైయ్యాం: చేరిన నాయకులు** ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ.. డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. "ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, గ్రామీణ ప్రాంతాల ప్రగతికి ఆయన పెద్దపీట వేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే కోట్ల నాయకత్వం, ఆయన సేవా తత్వం మమ్మల్ని ఎంతో ఆకర్షించాయి. అందుకే స్వచ్ఛందంగా టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నాం" అని వారు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరింత మంది యువత, మహిళలు, రైతులు టీడీపీ బాట పట్టనున్నారని వారు ధీమా వ్యక్తం చేశారు.

**ప్రజా సంక్షేమమే మా లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల** ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సాగుతున్న పారదర్శక పాలన, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ నమ్మకంతోనే ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ డోన్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ, ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి,ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం యువ నేత కోట్ల రాఘవేంద్ర రెడ్డి,మండల కన్వీనర్ మెట్టుపల్లి సుదర్శన్, సింగిల్ విండో అధ్యక్షులు సీమ సుధాకర్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు లక్క సాగరం లక్ష్మి రెడ్డి, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి,వై. లక్ష్మీనారాయణ యాదవ్, ఖాజాపీర్ , సుదర్శన్ , కుమ్మరి సుధాకర్,పట్టణ అధ్యక్షులు కొంగణపల్లి మధు, జనరల్ సెక్రటరీ నడిగడ్డ నాగేంద్ర, ఆర్. ఇ. నాగరాజు,గొల్ల రాంమోహన్ యాదవ్,నల్లమేకల పల్లి రాజశేఖర్ నాయుడు,పోదొడ్డి పుల్లారెడ్డి, నారాయణ,గుడిపాడు వెంకట్ రెడ్డి, పుల్లాసి దస్తగిరి, శివ,మోపూరి రామకృష్ణ, మాధవరం స్వామి,ఆలేబాద్ పరమేష్,రాచెర్ల రామచంద్ర రెడ్డి,మామిళ్ళపల్లి శ్రీను,పెద్దపూజర్ల కాంతరెడ్డి, గోపాల్, మహేష్,చిన్న ఓబిలేసు, బర్మా శ్రీధర్, రామ్మోహన్, హుసేనాపురం చంద్రశేఖర్, ఆర్.సి. మద్దిలేటి,వార్డ్ మెంబర్ వెంకటేష్, ఎస్కేవలి, గండికోట రమేష్, మహేంద్ర పాల్గొన్నారు.





## "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ప్రజలకు చేరువైన ప్రభుత్వ విజయాలను విస్తృతంగా చాటాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూన్ 11(నంది పత్రిక):-** రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులతో కార్యక్రమ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సాధించిన ప్రగతిని ప్రజలకు విస్తృతంగా తెలియజేయడమే లక్ష్యంగా జూన్ 12 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాస్థాయిలో జూన్ 17న నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సుమారు 5,000 మంది లబ్ధిదారులు, మార్గదర్శులు, వివిధ వర్గాల ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, యువత, విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను కార్యక్రమంలో ప్రదర్శించడంతోపాటు ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగశక్తి, ఉద్యోగ మేళాల ద్వారా ఉపాధి పొందిన యువత, గృహ నిర్మాణ లబ్ధిదారులు, తదితర పథకాల లబ్ధిదారులలో ఉత్తమ వక్తలను ఎంపిక చేసి కార్యక్రమంలో మాట్లాడేలా సిద్ధం చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, పరిశ్రమలు, పల్లె పండుగ, స్వచ్ఛత, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, హరితాభివృద్ధి తదితర రంగాలలో జిల్లాలో సాధించిన పురోగతిని గణాంకాలతో సహా ఆకర్షణీయంగా ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. టేక్కె ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఎల్ఈడి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, రవాణా సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే వేదికగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యోగా కార్యక్రమాల విజయవంత నిర్వహణకు అధికారులు, యోగా అసోసియేషన్లు సమన్వయంతో పనిచేయాలి







## యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం - ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూన్ 11(నంది పత్రిక):-** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహించనున్న యోగా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, యోగా అసోసియేషన్లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యోగ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై యోగా ప్రచార కార్యక్రమాలు, ప్రజల్లో యోగాపై అవగాహన పెంపు చర్యలు, నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 7 నుండి 21 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక యోగా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యోగా కార్యక్రమాల్లో పాల్గొని విశేష స్పందన చూపారని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక థీమ్‌లను కేటాయించగా, నంద్యాల జిల్లాకు యోగా అసోసియేషన్ల భాగస్వామ్యంతో ఈనెల 17వ తేదీ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించియున్నారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం, మహానంది వంటి ఆధ్యాత్మిక క్షేత్రాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యోగా ప్రాముఖ్యతను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు మహానంది దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు సుమారు 1,500 మంది పాల్గొనే యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జూన్ 17న నంద్యాల పట్టణంలో సుమారు 5,000 మంది పాల్గొనే భారీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. యోగా కార్యక్రమాల నిర్వహణకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ వెలుపల ఉన్న ప్రాంగణాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాల్గొనే వారికి అనుకూలంగా డయాస్ ఏర్పాటు, గ్రీన్ కార్పెట్, తాగునీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. చిన్న రాళ్లు, వ్యర్థాలను తొలగించి గ్రీన్ మ్యాట్లతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డిఎస్డిఓను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ, శానిటేషన్ లేదా ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు హౌస్‌కీపింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు 'పురమిత్ర' మొబైల్ యాప్‌లను వినియోగించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, పన్నులు, పౌర సేవలు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ యాప్‌ల ద్వారా నమోదు చేస్తే 24 గంటల్లోపు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా 'పురమిత్ర' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సులభంగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా, పాఠశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రజా ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఆయుష్ కోఆర్డినేటర్ డా. యశోధర, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పకృతి వైపరీత్యాల సమయంలో నష్ట నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ జూన్, 11 నంది పత్రిక :** రానున్న వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సన్నద్ధత ప్రణాళిక ను శాఖల వారీగా వారంలోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం వరదలపై సన్నద్ధత, జనగణన, ఎలెక్షన్స్ ఎస్.ఐ.ఆర్., 22 ఏ కేసులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్క్షన్ , 2 ఏళ్ల పాలన కార్యక్రమం, యోగాంధ్ర, తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తుఫానులు, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట నివారణకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులు సన్నద్ధత ప్రణాళికలు రూపొందించి సమర్పించాలన్నారు. వరదలు సమయంలో గండ్లు పడే అవసకం ఉన్న కాలువలు, చెరువులు, వంటి నీటి వనరులను ముందుగానే గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా, విద్యుత్ ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా ముందుగానే సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి సమస్యలు కలగకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జనగణన పనిని శుక్రవారం సాయంత్రం లోగా పూర్తిచేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే ని రెండురోజుల్లో 70 శాతం మేర పూర్తిచేయాలని, ఈనెల 13, 14 తేదీలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలన్నారు. కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజలకు అందించే సేవల్లో ప్రజలు సంతృప్తి స్థాయి మరింత పెరగాలని, తక్కువ శాతంలో ఉన్న శాఖల అధికారులు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని వారి శాఖల సేవల పట్ల ప్రజల సంతృప్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు పూర్తి ఐన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం..అభివృద్ధి.. సంక్షేమం' కార్యక్రమం ఈనెల 16వ తేదీన ఏలూరు లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, మట్టిని అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయాలన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులను యోగాంధ్ర కార్యక్రమంలో నమోదు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మి ప్రసన్న, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, జిల్లాలోని తహసీల్దార్లు,ఎంపిడిఓ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ డివిజన్ లోని పలు పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక తనిఖీ..





## ప్రజల రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలి..... శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయండి... జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**నంద్యాల క్రైం, జూన్ 11(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గురువారం నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నంద్యాల టూ టౌన్ (2 టౌన్ ), త్రీ టౌన్ (3 టౌన్), తాలూకా పోలీస్ స్టేషన్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ మరియు గోస్పాడు పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించి పలు రికార్డులు పరిశీలించడంతో పాటు జరుగుతున్న విధులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలోని స్టేషన్ డైరీ, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్) నిర్వహణ, అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించి, అత్యవసర సమయాల్లో స్పందించే వేగాన్ని (రెస్పాన్స్ టైం ) మరింత మెరుగుపరచాలని ఆదేశించారు.సీసీ కెమెరాల పనితీరు, 112 కాల్స్ పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని,పీజీర్స్ ఫిర్యాదులపై నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీతో పాటు స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెలవులకు టాటా.. ఇక బడిబాట...!

## నేటి నుంచి బడుగులకు పరుగులు మోగనున్న బడిగంట నేటి నుంచి పాఠశాలలు పున: ప్రారంభం



**జూపాడుబంగ్లా: జూన్: 11: (నంది పత్రిక )** 50 రోజులు వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటలు.. పాటలు.. అమ్మమ్మ... నాన్నమ్మ.. ఊర్లకు వెళ్లి హాయిగా గడిపేశారు. సెలవుల అనంతరము శుక్రవారం పాఠశాలలు మండల వ్యాప్తంగా పూన: ప్రారంభం కానున్నాయి . దీంతో విద్యార్థులు బడులకు పరుగులు పెట్టనున్నారు. మండలంలోని 38 స్కూల్లలో 3650 విద్యార్థులు ఉన్నారు. టీచర్స్183 మంది ఉన్నారు. శుక్రవారం నుంచి పాఠశాలలో ప్రత్యక్షం కానున్నారు. ప్రభుత్వం అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర సిద్ధం చేసింది. మండల వ్యాప్తంగా పాఠశాలలకు వీటిని తగిలించారు. స్కూల్ ప్రారంభం రోజు నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ ఇవ్వనున్నారు.

**:- పాఠశాలల్లో వసతులు పూర్తి చేసాము :-** పాఠశాలలో పున : ప్రారంభమయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. అన్ని పాఠశాలలో మౌనిక వసతులు ఏర్పాటు చేశాము. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తాం.మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం వాడుతున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ చేరాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు వీటిని అందిస్తారు. ఎంఈఓ చిన్న మద్దిలేటి జూపాడుబంగ్లా మండలం

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధించే వరకు పోరాటం ఆగదు

## గుండ్రేవుల ప్రాజెక్టుపై ప్రభుత్వాలు వెంటనే స్పష్టత ఇవ్వాలి జిల్లాకు జీవనాడిగా నిలిచే ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం తగదు గ్రామగ్రామాన సంతకాల సేకరణ చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలి కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా భవిష్యత్తును మార్చగల గుండ్రేవుల ప్రాజెక్టును సాధించే వరకు తమ పోరాటం ఆగదని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష స్పష్టం చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు సాధన కోసం గురువారం కోడుమూరులో చేపట్టిన జల సమర దీక్షకు ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మాజీ ఎమ్మెల్యే గఫూర్‌తో పాటు పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ... జిల్లాలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం గుండ్రేవుల ప్రాజెక్టుకు ఉందన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధి గురించి మాట్లాడే రాజకీయ నాయకులు, ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే పార్టీలు గుండ్రేవుల ప్రాజెక్టు విషయంలో మాత్రం మౌనం వహించడం ప్రజలను నిరాశకు గురిచేస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఈ ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్నప్పటికీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు దీనిపై చిత్తశుద్ధితో ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. జిల్లాకు అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టును పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవడం వల్లే కర్నూలు అభివృద్ధిలో వెనుకబడుతోందన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు అనేది కేవలం ఒక నీటి ప్రాజెక్టు కాదని, ఇది కర్నూలు జిల్లా ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగానికి, పారిశ్రామికాభివృద్ధి, గ్రామీణ జీవన ప్రమాణాల మెరుగుదలకు పునాది వంటిదని పేర్కొన్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న కర్నూలు నగరంతో పాటు గ్రామాలకు నీటిని అందించడంతో పాటు రైతులకు సాగునీటి భరోసా కల్పించే ఈ ప్రాజెక్టును "రాయలసీమ మినీ పోలవరం"గా అభివర్ణించారు. జిల్లాకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా గుండ్రేవుల ప్రాజెక్టు కోసం ఒక్కతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం మానుకోవాలని, గుండ్రేవుల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలను విస్మరించే నాయకులను భవిష్యత్తులో ప్రజలే ప్రశ్నించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రతి గ్రామానికి వెళ్లి గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. లక్షలాది మంది ప్రజల సంతకాలతో భారీ వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి జిల్లా ప్రజల గొంతుకను ప్రభుత్వానికి వినిపిస్తామని స్పష్టం చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గఫూర్, రైతు సంఘాల నేతలు పులకర్తి భాస్కర్ రెడ్డి, గూడూరు నాగిరెడ్డి, జూలకల్ లక్ష్మిరెడ్డి, వెంకటేష్, రవి, నౌషద్, సుంకన్న, విద్యార్థి నాయకులు రవి, రంగముని, కేపీఎస్ సభ్యులు హరినాథ్, శ్రీను, మధు, భార్గవ్, రామాంజనేయులు, నాగరాజు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 11, నంది పత్రిక** శ్రీ అహోబిల లక్ష్మీనరసింహ స్వామిని వైఎస్ఆర్సీపీ కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలవారికి స్వాగతం పలికి స్వామివారికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం పూలమాలలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి సింగం వెంకటేశ్వర్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి పలచాని, మల్లికార్జునరెడ్డి, వైసీపీ నాయకులు నాసారీ వెంకటేశ్వర్లు, మండల వైకాపా నాయకులు వైకాపా కార్యకర్తలు, అబిమానులు, పాల్గొన్నారు.



నంది పత్రిక

శుక్రవారం 12 - 06 -2026

## ముగిసిన ఆర్.కే బ్యాడ్మింటన్ అకాడమీ సమ్మర్ క్యాంప్ టోర్నమెంట్ 2026: చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం





**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 11 ( నంది పత్రిక )** ఆర్.కే బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు మరియు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సమ్మర్ క్యాంప్‌లో మొత్తం 100 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని బ్యాడ్మింటన్ క్రీడలో శిక్షణ పొందారు. ఈ ముగింపు వేడుకలకు శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రొఫెసర్ డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి (ఛైర్మన్, శ్రీ రామకృష్ణ విద్యాసంస్థలు) మాట్లాడుతూ "వేసవి సెలవుల్లో పిల్లలు కేవలం ఇళ్లకే పరిమితం కాకుండా, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ ఇలాంటి క్యాంపుల ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ మరియు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అభినందనీయం. పిల్లలందరూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించవచ్చు, దానికి నిరంతర కృషి, కఠిన శ్రమ ఎంతో అవసరం. మన కాలేజీకి చెందిన క్రీడాకారిణి సౌజన్య ఆల్ ఇండియా లెవెల్ మరియు ఇంటర్నేషనల్ (అంతర్జాతీయ) స్థాయిలో రాణించి కాలేజీకి ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. రాబోయే తరం పిల్లలను కూడా స్పోర్ట్స్ వైపు నడిపించేలా తల్లిదండ్రులు పూర్తి ప్రోత్సాహాన్ని అందించాలి. చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యం అని తెలిపారు.

డాక్టర్ జి. హేమంత్ రెడ్డి (డైరెక్టర్, శ్రీ రామకృష్ణ విద్యాసంస్థలు) మాట్లాడుతూ

"ప్రస్తుత కాలంలో బాడీ ఫిట్నెస్ మరియు స్పోర్ట్స్ ప్రతి ఒక్కరికి అవసరం. బ్యాడ్మింటన్ క్రీడ ద్వారా పిల్లల్లో ఏకాగ్రత, చురుకుదనం మరియు సమయస్ఫూర్తి పెరుగుతాయి. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లలు క్రమశిక్షణను, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకున్నారని నమ్ముతున్నాను. ఇంతటి చక్కటి శిక్షణను అందించిన అకాడమీ నిర్వాహకులను, కోచ్‌ను అభినందిస్తున్నాను అని పేర్కొన్నారు.

ఎమ్. సాయినాథ్ రెడ్డి (హెడ్ కోచ్, ఆర్.కే బ్యాడ్మింటన్ అకాడమీ) మాట్లాడుతూ

"గత 40 రోజులుగా పిల్లలు చూపించిన క్రమశిక్షణ, నేర్చుకోవాలనే తపన నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడారు. భవిష్యత్తులో వీరిలో ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లుగా ఎదుగుతారనే నమ్మకం నాకుంది. క్రీడలను ప్రోత్సహిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా వివిధ విభాగాలలో నిర్వహించిన టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన

విజేతల వివరాలు

బాలికల విభాగం

అండర్-9 సింగిల్స్

విజేత ,జైస్వి

రన్నరప్ ఇషిక

అండర్-13 సింగిల్స్

1వ స్థానం: గీత

2వ స్థానం: ఆశ్రిత

3వ స్థానం: చక్రిణి

4వ స్థానం: లేఖన

బెస్ట్ ప్లేయర్ ,తన్మయి

అండర్-15 సింగిల్స్

1వ స్థానం: కావ్య

2వ స్థానం: గోపిక

3వ స్థానం: మన్విత

అండర్-15 డబుల్స్

1వ స్థానం: శ్రేష్ఠ & అక్షర

2వ స్థానం: మన్విత & మిధున

లిబాలుర విభాగం లి

అండర్-9 సింగిల్స్

1వ స్థానం: షాన్విక్

2వ స్థానం: దీపు

3వ స్థానం: సాయి

బెస్ట్ ప్లేయర్ ధృవ్

అండర్-9 డబుల్స్

1వ స్థానం: అయాన్ & తేజోరామ్

2వ స్థానం: విహాన్ & వేదాంశ్

అండర్-11 సింగిల్స్

1వ స్థానం: లోకనాథ్

2వ స్థానం: సాత్విక్

3వ స్థానం: సుబినయ్

4వ స్థానం: యక్షిత్ ఎమ్.

బెస్ట్ ప్లేయర్స్ లోహినాథ్ (లోహి), హేమనాథ్, సంజయ్ రాజ్

అండర్-13 సింగిల్స్

1వ స్థానం: దర్శిల్

2వ స్థానం: సుజిత్ కృష్ణ

3వ స్థానం: ఇషాన్

4వ స్థానం: శ్రేయాంశ్

అండర్-13 డబుల్స్

1వ స్థానం: బాలాజీ & నిహాన్

2వ స్థానం: శ్రేయాంశ్ & రిషాన్

3వ స్థానం: కాన & ఇషాన్

4వ స్థానం: మన్విత్ & రుత్విక్

అండర్-15 డబుల్స్

1వ స్థానం: గౌతమ్ & నిహాల్

2వ స్థానం: వంశీకృష్ణ & సాగర్

3వ స్థానం: సిద్ధార్థ్ & హర్ష

4వ స్థానం: సాత్విక్ & ప్రేమ్

సీనియర్స్ విభాగం

సీనియర్స్ సింగిల్స్

1వ స్థానం: బింద్రా

2వ స్థానం: మహీన్

3వ స్థానం: కారుణ్య

4వ స్థానం: హరినాథ్ గౌడ్

సీనియర్స్ డబుల్స్

1వ స్థానం: ఉమర్ & మోక్షిత

2వ స్థానం: వివేక్ & గౌతమ్

టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి విజేతలుగా, రన్నరప్‌లుగా నిలిచిన క్రీడాకారులందరికీ ముఖ్య అతిథులు ప్రొఫెసర్ డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి గారు మరియు డాక్టర్ జి. హేమంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రత్యేక ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు అద్భుతమైన శిక్షణ అందించి క్యాంప్‌ను విజయవంతం చేసినందుకు గాను అకాడమీ హెడ్ కోచ్ శ్రీ ఎమ్. సాయినాథ్ రెడ్డి గారిని, మేనేజ్‌మెంట్ తరపున శ్రీ సాయి కుమార్ గారిని మరియు ఇతర కోచింగ్ సిబ్బందిని శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది మరియు క్రీడాభిమానులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.





# ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లలో గణనీయమైన పురోగతి

## - పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, బ్యూరో చీఫ్ జూన్ 11 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సీవీ వర్జినియా పొగాకు వేలం ప్రక్రియ గత పది రోజులుగా మెరుగుదల సంకేతాలను చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కొనుగోలుదారుల భాగస్వామ్యం పెరగడం, మార్కెట్‌లో లిక్విడిటీ మెరుగుపడడం, వేలం కేంద్రాల్లో తిరస్కరణలు గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామాలని ఆయన పేర్కొన్నారు. పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై గురువారం సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, అలాగే పొగాకు పండించే జిల్లాల ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జూన్ 11 నాటికి టొబాకో బోర్డు ఆధ్వర్యంలోని వేలం వేదికల ద్వారా మొత్తం 15.65 మిలియన్ కిలోగ్రాముల ఎఫ్‌సీవీ పొగాకు మార్కెటింగ్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 16 వేలం కేంద్రాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 8,000 బేళ్ల పొగాకు వస్తుండటంతో మార్కెటింగ్ ప్రక్రియ సజావుగా సాగడమే కాకుండా కొనుగోలుదారుల పాల్గొనడం కూడా మెరుగుపడిందన్నారు. ఇటీవలి కాలంలో అత్యంత ముఖ్యమైన పరిణామం తిరస్కరణలు (=వయవష్టిఅశీఅం) "నో బిడ్" (బీశీ దీఱం) స్థాయిలు గణనీయంగా తగ్గడమేనని మంత్రి తెలిపారు. గతంలో 30 నుంచి 37 శాతం మధ్య ఉన్న తిరస్కరణల శాతం ప్రస్తుతం సుమారు 20 శాతానికి తగ్గిందని చెప్పారు. ఇది మార్కెట్‌లో పొగాకుకు మెరుగైన ఆదరణ లభిస్తోందనే విషయాన్ని సూచిస్తోందని, అలాగే వ్యాపార అవసరాలకు అనుగుణంగా పొగాకు సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కోసం టొబాకో బోర్డు అన్ని వర్గాల భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 8న వ్యాపార వర్గాలు, ఎగుమతిదారులు, కొనుగోలుదారులు, రైతు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని మార్కెట్‌లో లిక్విడిటీ పెంచేందుకు ఆచరణాత్మక వ్యూహాలపై చర్చించామని తెలిపారు. ఈ సమావేశాల్లో కొనుగోలుదారులు, వ్యాపార వర్గాలు అన్ని గ్రేడ్ల పొగాకును సమతుల్యంగా వేలానికి తీసుకువస్తే దేశీయ, ఎగుమతి మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు మరింత పెంచే అవకాశం ఉంటుందని వెల్లడించారని చెప్పారు. మరోవైపు రైతులు కూడా తిరస్కరణలు తగ్గించి కొనుగోళ్లు నిరంతరాయంగా కొనసాగితే అన్ని గ్రేడ్ల పొగాకును మార్కెట్‌కు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని వివరించారు. సమావేశాల్లో అన్ని వర్గాల మధ్య సమతుల్య గ్రేడ్ల సరఫరా, కొనుగోలుదారుల భాగస్వామ్యాన్ని పెంచడం, వేలం కేంద్రాలకు నియంత్రిత స్థాయిలో పొగాకు రాకలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందన్నారు. ఈ నేపథ్యంలో టొబాకో బోర్డు అన్ని కొనుగోలు సంస్థలతో సమన్వయం చేస్తూ వారానికి కొనుగోలు లక్ష్యాలను నిర్దేశించి, పంటను క్రమబద్ధంగా మార్కెటింగ్ చేయడంతో పాటు రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను వేగంగా విక్రయించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. దాదాపు పది రోజుల క్రితం ఉన్న పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం కొనుగోలు సంస్థలు తమ భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచి మరింత చురుకుగా పొగాకు కొనుగోళ్లు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. దీనివల్ల మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడి కొనుగోళ్లకు ఊపు వచ్చిందన్నారు. పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, టొబాకో బోర్డు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులు, వ్యాపార వర్గాలు, కొనుగోలుదారుల సహకారం కొనసాగడంతో పాటు టొబాకో బోర్డు చేపడుతున్న చర్యల ఫలితంగా రానున్న వారాల్లో మార్కెట్‌లో లిక్విడిటీ మరింత మెరుగుపడి కొనుగోలు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# జాబ్ క్యాలెండర్‌తో దగా చేసిన జగన్ రెడ్డి...

# మెగా డీఎస్సీపై కొత్త డ్రామాలకు తెర

## పారదర్శకత, వేగానికి ప్రతీకగా మెగా డీఎస్సీ... 148 రోజుల్లో 16,347 ఉద్యోగాలతో లోకేష్ సరికొత్త రికార్డు ఉద్యోగాలే లక్ష్యంగా పాలన... యువత భవిష్యత్తుకు భరోసాగా నిలిచిన చంద్రబాబు-లోకేష్

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం బ్యూరో చీఫ్, జూన్ 11: నంది పత్రిక** రాష్ట్రంలో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావడం కూడా ఓర్వలేక గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి మెగా డీఎస్సీపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ మరో రాజకీయ డ్రామాకు తెరలేపారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా సక్రమంగా ఇవ్వలేని వ్యక్తి, కేవలం 148 రోజుల్లో దేశంలోనే రికార్డు స్థాయిలో 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వంపై బురదజల్లడం దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎన్నికల ముందు 2.30 లక్షల ఉద్యోగాలు, 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, ఐదేళ్లపాటు జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. చివరకు ఎన్నికలకు రెండు నెలల ముందు 6,100 పోస్టులతో కంటితుడుపు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని గుర్తుచేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకూడదనే దురుద్దేశంతో నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి వివిధ రూపాల్లో ఏకంగా 240 కేసులు వేయించారని పల్లా ఆరోపించారు. అయితే అన్ని స్థాయిల న్యాయస్థానాలు ప్రభుత్వ విధానాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గొడ్డలి పార్టీకి కోర్టుల్లోనే గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే కోర్టులో ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేశారని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దీనిని ఒక సవాల్‌గా తీసుకుని కేవలం 148 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. కోర్టు కేసులు, లీకేజీలు, రాజకీయ జోక్యాలకు తావులేకుండా దేశంలోనే అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న 16,347 మంది ఉపాధ్యాయుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడమే జగన్ లక్ష్యమని పల్లా విమర్శించారు. ఏడాది క్రితమే ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు నేడు పాఠశాలల్లో సేవలందిస్తుంటే, వారి కుటుంబాల్లో అనుమానాలు రేకెత్తించేలా మాట్లాడటం దుర్మార్గమన్నారు. వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల కలలను అవమానించే ప్రయత్నమనిమండిపడ్డారు.

మెగా డీఎస్సీ పరీక్షలను టిసిఎస్ ఐ ఓ ఎన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా 256-బిట్ ఎన్‌క్రిప్షన్ భద్రతతో నిర్వహించామని పల్లా తెలిపారు. ఐఐటీ, జేఈఈ వంటి జాతీయ స్థాయి పరీక్షలు నిర్వహించే వేదికపై లీకేజీలు జరిగాయని మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అన్నారు. 42 వేల ప్రశ్నలను ఎస్సీఈఆర్టీ నిపుణులు ప్రత్యేక భద్రతా గదిలో రూపొందించారని, ప్రతి సెషన్‌లో ర్యాండమైజేషన్ విధానం అమలు చేయడం వల్ల లీకేజీకి అవకాశం లేదన్నారు. కాల్ లెటర్ పంపితే ఉద్యోగం వచ్చేసినట్టే అన్నట్లుగా మాట్లాడటం గొడ్డలి పార్టీ నేతల అవగాహన రాహిత్యాన్ని సూచిస్తోందన్నారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్ అనేది నియామక ప్రక్రియలో సాధారణ దశ మాత్రమేనని, అర్హతలు, సర్టిఫికెట్లు పరిశీలించిన తర్వాతే తుది ఎంపిక జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎస్సీ వర్గీకరణతో పాటు మహిళలు, దివ్యాంగులు, క్రీడాకారులు, మాజీ సైనికులకు సంబంధించిన హారిజాంటల్ రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేశామని తెలిపారు. అభ్యర్థుల ర్యాంకులతో పాటు రోస్టర్, కమ్యూనిటీ, రిజర్వేషన్ల ఆధారంగానే ఎంపికలు జరిగాయని, కొన్ని ఉదాహరణలను వక్రీకరించి మొత్తం ప్రక్రియను తప్పుబట్టడం దురుద్దేశపూరితమన్నారు. స్పోర్ట్స్ కోటా కింద 3 శాతం రిజర్వేషన్‌ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని, 431 పోస్టులు కేటాయించి వేలాది క్రీడాకారులకు అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి కమిటీల ద్వారా కఠిన పరిశీలన తర్వాతే ఎంపికలు జరిగాయని, నకిలీ సర్టిఫికెట్లకు తావులేకుండా నిబంధనలను మరింత కఠినతరం చేశామని తెలిపారు. 2006 డీఎస్సీ కడప స్కాం, గ్రూప్-1 మూల్యాంకన వివాదం, ఫేక్ కారుణ్య నియామకాలు, ఉపాధ్యాయ బదిలీల్లో అవినీతి వంటి ఘటనలను ప్రజలు మర్చిపోలేదని పల్లా పేర్కొన్నారు. 2006 డీఎస్సీలో ఓఎంఆర్ షీట్లను మార్చి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో అర్హత లేని వ్యక్తులతో పేపర్లు దిద్దించి వందలాది మంది అభ్యర్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందీ జగన్ ప్రభుత్వమేనన్నారు. జీవో-117 ద్వారా దాదాపు 12 లక్షల మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని పల్లా విమర్శించారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, యువతను ఆధారపడేలా చేయడమే వారి లక్ష్యమని అన్నారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని వారు, వేలాది ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి అభివృద్ధి, విద్యా వ్యవస్థకు బలోపేతం అనే లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అబద్ధాలు, అపవాదులు, కుట్రల రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే సమాధానం చెప్పారని, భవిష్యత్తులో మరింత గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



# శ్రీశైలం దేవస్థానంలో శ్రీస్వామిఅమ్మ వార్ల సేవలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (దేవదాయశాఖ)





**శ్రీశైలం జూన్ 11(నంది పత్రిక)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (దేవదాయశాఖ) శ్రీ సి. హెచ్. సీతారామాంజనేయప్రసాద్ (11.06.2026) శ్రీశైలానికి విచ్చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సాయంకాలం ఆలయం వద్దకు చేరుకున్న వీరికి కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చక స్వాములు, ఆలయ అధికారులు సాదరముగా స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనాంతరము వీరికి వేదాశీర్వచనముతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటము అందజేయబడ్డాయి.

ఈ సందర్భముగా శ్రీ సి. హెచ్. సీతారామాంజేనేయ ప్రసాద్ వారు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి సంబంధించి మరియు ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను కార్యనిర్వహణాధికారి వారితో చర్చించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com